సామాజిక, రాజకీయ పక్షపత్రిక

25 అక్టోబర్ 2017
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

## రైతును ముంచుతున్న టీఆర్ఎస్ నిర్లక్ష్యం, భరోసానిస్తున్న బిజెపి



# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:27 | సంచిక:23 | 25 అక్టోబర్ 2017


ఈ సంచికలో...


- సామాన్యుడి కర్తృత్వ నిష్ఠను నీరుగార్చడం దేశద్రోహంతో సమానం! ... 03
- బిజెపి విజయాలు కనిపించవా? ... 04
- మోదీ కృషితో నవ భారతం సాకారం ... 05
- రైతును ముంచుతున్న టీఆర్ఎస్ నిర్లక్ష్యం, భరోసానిస్తోన్న బిజెపి ... 07
- రైతు ఏడిస్తే కేసీఆర్ పట్టించుకోరా..? ... 11
- ఎస్సెల్బీసీపై కేసీఆర్ నిర్లక్ష్యం ... 12
- నాసిరకం చైనా మందులకు కళ్లెం ... 14
- నరేంద్ర భాయ్‌తో గుజరాత్ ప్రజల అనుబంధం ప్రత్యేకం ... 15
- మెట్రోతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం ... 16
- హెచ్ఎమ్‌డీఏ పటిష్ఠతకు లక్ష్మన్ సూచనలు ... 18
- ఆగ్రహ నిగ్రహమే మనకు జీవన ప్రమాణం! ... 20
- నిజాం మెడలు వొంచిన ఉక్కుమనిషికి నివాళులు ... 21
- అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి ... 23
- నోట్లరద్దు, జీఎస్టీపై కువిమర్శలు ... 24
- 27 వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ... 25
- విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న 'మన్ కీ బాత్' ... 26
- అసహనంతో ప్రత్యర్థులపై కేసీఆర్ చిందులు ... 28
- వర్షాలతో హైదరాబాద్ అతలాకుతలం ... 29
- సీపీఎం అంతంతోనే రాజకీయ హింసకు తెర ... 30
- జన రక్ష యాత్రతో కమ్యూనిస్టులకు గుబులు ... 31
- జనధన్ ఖాతాలతో గ్రామీణ విప్లవం ... 32



మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866

Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan, Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.


# సంపాదకీయం

## సామాన్యుడి కర్తృత్వ నిష్ఠను నీరుగార్చడం దేశద్రోహంతో సమానం!

వివిధ రంగాల ఆర్థిక పురోగతి సమాహారమే దేశ ఆర్థిక ప్రగతి. దేశ ఆర్థిక పురోగతిని లెక్క కట్టడానికి సామాన్యుల కొలమానాలు, ఆర్థిక నిపుణుల ప్రమాణాలు వేర్వేరుగా ఉంటాయి. నిత్యావసరాల ధరవరల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా దేశ ఆర్థిక పురోగతిని అంచనా వేయడమే సామాన్యుల పద్ధతి. ఆర్థిక నిపుణులు ఉపయోగించే పారిభాషిక పదాలు, గణాంక సమాచారం ఆధారంగా దేశ ప్రగతిని అంచనా వేయడానికి సామాన్యులు సాహసించరు. ఆ రంగ విద్యావంతుల, నిపుణుల విశ్లేషణ, వ్యాఖ్యానాలు ఆధారంగా ఓ నిర్ధారణకు రావడానికి సామాన్యులు ప్రయత్నిస్తుంటారు. కనుక దేశ పురోగతి పట్ల సామాన్యులకు సరైన అవగాహన కలిగించడం అర్థిక రంగ నిపుణుల, విద్యావంతుల, మీడియా సంస్థల కర్తవ్యం. బాధ్యత మరచిన మేధావులు, కొన్ని మీడియా సంస్థలు తమ రాజకీయ రాగద్వేషాలకు అనుగుణంగా దేశ ప్రగతి విశ్లేషణలను వండి వార్చి ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించడం పరిపాటి అయింది.

ద్రవ్యోల్బణం(ఇన్‌ఫ్లేషన్), స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) అనే రెండు అంశాలను పోల్చి చూసి సామాన్యులు సైతం దేశ పురోగతిని స్థూలంగా అంచనా వేయవచ్చని ఆర్థిక నిపుణులు అంటారు. ద్రవ్యోల్బణం కన్నా జిడిపి ఎంతో కొంత అధికంగా ఉండటం దేశ ఆర్థిక సౌభాగ్యాన్ని సూచిస్తుంది. ఆధిక్యత కనీసం 1.5శాతం కన్నా మిన్నగా ఉండాలి. ఇంకా ఎంత ఎక్కువ ఉంటే అంతమేలు. అలాగే అది 1.5శాతం కన్నా తక్కువ ఉంటే ప్రమాదం. అది ఇంకా ఎంత తక్కువైతే అంతముప్పు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టి అమలు ఫలితంగా దేశ ఆర్థిక ప్రగతి క్షీణిస్తోందని ఇటీవల కొందరు ఆక్రోశిస్తున్నారు. కాని నిత్యావసరాలైన పలురకాల పప్పు దినుసుల ధరలు నాలుగైదు రెట్లు తగ్గటం, కిలో 250 రూపాయల దాకా ఎగబాకిన కందిపప్పు 50కి దిగిరావడం, 200 అందుకున్న మినపప్పు 60కి తగ్గడంతో సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు సైతం సంతోషిస్తున్నారు. గత పది పన్నెండేళ్ళ గణాంక సమాచారాన్ని పరిశీలిస్తే ఆర్థిక నిపుణుల తరహాలో సామాన్యులు సైతం వాస్తవాన్ని అర్థం చేసుకోవచ్చు.

2004లో ద్రవ్యోల్బణం 3.7శాతం కాగా, జిడిపి 6.2 శాతం. 2005లో ద్రవ్యోల్బణం 5.57శాతం కాగా, జిడిపి 8.4 శాతం. 2006లో ద్రవ్యోల్బణం 6.53 శాతం కాగా, జిడిపి 9.2శాతం. 2007లో ద్రవ్యోల్బణం 5.51శాతం కాగా, జిడిపి9 శాతం.

2004 వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నుండి తమకు బలమైన ఆర్థిక వ్యవస్థ అందిందని ఆ తరువాత మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని యుపిఎ ప్రభుత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన చిదంబరం వెల్లడించారు.

యుపిఎ పాలన కొనసాగిన 2008లో ద్రవ్యోల్బణం 9.7శాతం కాగా, జిడిపి 7.4 శాతం. 2009లో ద్రవ్యోల్బణం 14.97 శాతం కాగా, జిడిపి 7.4శాతం. 2010లో ద్రవ్యోల్బణం 9.47శాతం కాగా, జిడిపి 10.4 శాతం. 2011లో ద్రవ్యోల్బణం 6.49 శాతం కాగా, జిడిపి7.2 శాతం 2012లో ద్రవ్యోల్బణం 11.17శాతం కాగా, జిడిపి 6.5 శాతం. 2013లో ద్రవ్యోల్బణం 9.13 శాతం కాగా, జిడిపి 3.2శాతం.

యుపిఎ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో 2013లో 9.13 శాతానికి ఎగబాకిన ద్రవ్యోల్బణాన్ని, 3.2 శాతానికి పడిపోయిన జిడిపిని చూస్తే తెలుస్తుంది. మోదీ నాయకత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం 2014లో అధికార పగ్గాలు చేపట్టిన పిదప ఆర్థిక పరిస్థితిలో వచ్చిన మార్పు మోదీ వ్యతిరేకులకు అసూయ కలిగిస్తోంది.

2014లో ద్రవ్యోల్బణం 5.6 శాతం కాగా, జిడిపి 7.2 శాతం. 2015లో ద్రవ్యోల్బణం 6.32 శాతం కాగా, జిడిపి 8శాతం. 2016లో ద్రవ్యోల్బణం 2.23 శాతం కాగా, జిడిపి 7.1శాతం.

ప్రాథమికంగా అందరి శ్రమ పొట్ట కూటి కోసమే అయినా, తన శ్రమ ఫలితంగా దేశం పురోగమిస్తుందన్న విశ్వాసం సామాన్యునిలో ఉత్సాహాన్ని నింపి కర్తవ్యోన్ముఖుణ్ణి చేస్తుంది. రాజకీయ రాగద్వేషాలతో వాస్తవాలను వక్రీకరించి, సామాన్యుడి కర్తృత్వ నిష్ఠను నీరుగార్చే చర్యలు దేశద్రోహంతో సమానం!

# బిజెపి విజయాలు కనిపించవా?

• రాకా



ఒక వైపు తమ బాకాలతో కాంగ్రెస్, వామ పక్షాలు బిజెపిపై విష ప్రచారం కొనసాగిస్తున్నా ప్రజలు మాత్రం దానిని పట్టించుకోవడం లేదు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో పాలన పట్ల, కేంద్ర ప్రభుత్వం పనితీరు పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఓటింగ్ తరువాత ఓటింగ్‌లో జనం తమ తీర్పును ఇస్తూనే ఉన్నారు.

జీఎస్‌టీ పేద ప్రజల నడ్డిని విరిచిందని, నోట్ల రద్దు కుటుంబాల ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందని కాంగ్రెస్ సత్యదూర కథనాలతో చెవిన ఇల్లు కట్టుకుని పోరాడుతోంది. కానీ ప్రజలు ఈ ప్రచార హోరును పట్టించుకోవడం లేదు. అందుకు తాజా ఉదాహరణ మహారాష్ట్ర, మణిపూర్‌లలో జరిగిన స్థానిక ఎన్నికలు.

మహారాష్ట్రలో 3884 గ్రామపంచాయతీలు తొలి దశ ఎన్నికలకు వెళ్లాయి. వాటిలో సోమవారం నాటికి (అక్టోబర్ 9) 2974 స్థానాల ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో బిజెపి 1457 స్థానాలు గెలుచుకుంది. అంటే యాభై శాతం స్థానాలను గెలుచుకుంది. ప్రధాన విపక్షం కాంగ్రెస్ 301 స్థానాలు, శివసేన 222 స్థానాలు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 194 స్థానాలను గెలుచుకుంది. మిగతా స్థానాల్లో ఇండిపెండెట్లు విజయం సాధించారు. ఈ ఫలితాల వల్ల స్పష్టంగా అర్థమౌతున్నదేమిటంటే విపక్షాలు ఎంత విష ప్రచారం చేసినా, ప్రజలు వాటిని పట్టించుకునే స్థితిలో లేరు. ఈ గ్రామ పంచాయతీలు రాష్ట్రంలోని మరాఠ్వాడా, విదర్భ, ఉత్తర మహారాష్ట్ర ప్రాంతాలకు చెందినవి. అంటే రాష్ట్రవ్యాప్త ప్రజాభిప్రాయానికి ఇవి అద్దం పడుతున్నాయి. బీడ్ జిల్లాలోని పర్లీ ప్రాంతం, విదర్భాలోని బుల్దానా జిల్లాల్లో మాత్రమే విపక్షాలు గణనీయమైన విజయాన్ని సాధించగలిగాయి. మిగతా అన్ని చోట్ల బిజెపి అప్రతిహత యాత్ర కొనసాగింది.

గతంలో కాంగ్రెస్ ఎన్‌సీపీ పాలనలో పంచాయతీ ప్రధాన్‌ల ఎన్నిక ఎన్నికైన వార్డు మెంబర్లు చేసుకునేవారు. దీనికి భిన్నంగా బిజెపి పంచాయత్ ప్రధాన్‌ల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించింది. గతంలో మునిసిపల్ కౌన్సిళ్లకు కూడా ఇలాగే ఎన్నికలు నిర్వహించింది. మునిసిపల్ ఎన్నికలు మే నెలలో జరిగాయి. అందులో బిజెపి అతి పెద్ద పార్టీగా అత్యధిక స్థానాలను సాధించింది. ఆ తరువాత జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లోనూ పార్టీ భారీ విజయాలను నమోదు చేసింది. అంతకుముందు ఫిబ్రవరిలో జరిగిన మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ బిజెపి ఘన విజయాలను సాధించింది. బృహన్ముంబాయి కార్పొరేషన్ ఎన్నికల్లో శివసేన తరువాత రెండో అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించింది. ఈ ఫలితాలన్నీ సుపరిపాలనకు ప్రజలిచ్చిన అనుకూల తీర్పుగా భావించాలి. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దేవేంద్ర ఫడ్నవిస్ నాయకత్వంలో పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. జీఎస్‌టీ, నోట్ల రద్దు వంటి విషయాల్లో ప్రభుత్వంపై విపక్షాలు విపరీత ప్రచారం చేసినా ప్రజలు వాటిని పట్టించుకోలేదు.

అయితే ఒక వర్గం మీడియా, కాంగ్రెస్ అనుకూల శక్తులు ఈ వాస్తవాలను గుర్తించకుండా నాందేడ్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ విజయానికి ప్రచార పరంగా పెద్దపీట వేశాయి. నిజానికి నాందేడ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత అశోక్ చవాన్‌కి కంచుకోట. గతంలోనూ ఇక్కడ కాంగ్రెస్ ఏలుబడిలో ఉండేది. ఈ సారి కూడా కాంగ్రెస్ విజయం సాధించింది. అయితే బిజెపి ఓట్ల శాతం ఇరవై అయిదు శాతానికి పెరిగింది. సీట్ల సంఖ్య కూడా గతంలో పోలిస్తే మూడింతలు పెరిగింది. ఈ వాస్తవాలను మీడియా ప్రతిబింబించలేదు.

ఇటు ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లోనూ జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగాయి. దీనిలో 60 స్థానాల్లో బిజెపి 41 స్థానాలను గెలుచుకుంది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేంద్ర సింగ్ ఈ విజయాన్ని ఇచ్చినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ విజయానికి కూడా రావలసినంత ప్రాచుర్యం రాలేదు. కేరళలోని వేంగరలో జరిగిన ఉప ఎన్నికలో బిజెపి మూడో స్థానం నుంచి నాలుగో స్థానానికి పడిపోయిన వార్తకు మాత్రం ఉద్దేశపూర్వకంగా ప్రాచుర్యం లభించింది. వేంగర ముస్లిం జనాధిక్య మల్లప్పురం జిల్లాలో ఉంది. అక్కడ ఇంతకు ముందు కూడా ముస్లిం లీగ్ అభ్యర్థే 2011 నుంచి గెలుస్తూ వస్తున్నాడు. మాజీ మంత్రి కున్హాలి కుట్టి మరణానంతరం ఉప ఎన్నికలు జరిగితే అందులో ముస్లిం లీగ్ తిరిగి విజయం సాధించింది. అధికార లెఫ్ట్ ఫ్రంట్ విజయం సాధించలేకపోయింది. ఆయనపై కాంగ్రెస్ మద్దతు ఉన్న ముస్లిం లీగ్ 23,000 ఓట్లతో గెలుపొందింది. గతంలో లెఫ్ట్ ఫ్రంట్‌తో జత కట్టిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా అనే మతతత్వ పార్టీ ఈ సారి విడిగా పోటీ చేసింది. దానికి దాదాపు ఎనిమిది వేల ఓట్లు వచ్చాయి. దీంతో బిజెపి మూడో స్థానం నుంచి నాలుగో స్థానానికి పడిపోయిందని ఒక వర్గం మీడియా ప్రచారం చేస్తోంది. వాస్తవమేమిటంటే అధికార వామపక్ష ఫ్రంట్ ఓడిపోయింది. కాంగ్రెస్ మెజారిటీ తగ్గింది. ఈ వాస్తవాలన్నిటినీ ఉద్దేశపూర్వకంగా మరుగున పరచి బిజెపి నాలుగో స్థానంలో అన్న వార్తను రాస్తున్నాయి. దీని వెనుకున్న రాజకీయం సుస్పష్టం.

అయితే అరచేతితో సూర్య కాంతిని ఆపడం అసంభవం. బిజెపి విజయయాత్ర గురించి రాయనంత మాత్రాన అది లేదనుకోవడం పొరబాటు. త్వరలో జరగనున్న హిమాచల్, గుజరాత్ ఎన్నికల ఫలితాలు బిజెపి బలిమిని తెలియచేస్తాయి. కిందపడినా నా చేయి పైన ఉందనే వితండవాదులు ఏమంటారో చూద్దాం. ■



మనం చేస్తున్నది పేదరికంపై పోరాటం. వారి లోపల దాగున్న ప్రతిభను జాగృతంచేసి విజయం సాధిద్దాం.

వర్తమానం

# మోదీ కృషితో నవ భారతం సాకారం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో 2022 నాటికి నవ భారత స్వప్నం సాకారమవుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. అక్టోబర్ 14న ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బిజెపి ఆధ్వర్యంలో అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన "నవ భారత్ – పునర్వైభవం దిశగా ముందడుగు" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా॥ లక్ష్మణ్ మోదీ పాలనలో కులమతాలకు అతీతంగా పేదలందరి జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రయోజనాలు పక్కదారి పట్టకుండా అర్హులకే అందజేయడం వల్ల ఇది సాధ్యమవుతుందన్నారు.



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 65 ఏళ్ల వరకు పేదలకు మరుగుదొడ్లు లాంటి కనీస సదుపాయాలు కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. గ్రామాల్లోనే కాకుండా హైదరాబాద్ లాంటి నగరాల్లో సైతం ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల వసతి లేకపోయిందన్నారు. ఫలితంగా హైస్కూల్‌లో అమ్మాయిల డ్రాపవుట్లు అధికంగా ఉండేవని తెలిపారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట బురుజు నుంచి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో స్వచ్ఛ భారత్‌ను సాధిస్తామని, మరుగుదొడ్లు నిర్మిస్తామని చెప్పారని తెలిపారు. పేదలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్లనూ అందిస్తున్నారని తెలిపారు.

భారత్‌లోని తమ స్వగ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్న ఎన్నారైలను లక్ష్మణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఎన్నారైలు "జై తెలంగాణ" నినాదాలు చేశారు. తెలంగాణలోనూ బిజెపి అధికారంలోకి రావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రసంగించిన బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కావడమే నవభారతానికి తొలి అడుగుగా వర్ణించారు. ఒకప్పుడు భారత్ విశ్వగురువుగా వర్ధిల్లిందని, అయితే విదేశీ దండయాత్రలు, దురాక్రమణలతో దేశంలోని సంపదను తరలించుకుపోవడంతో ఆ స్థానం కోల్పోయిందని అన్నారు. వారి కొనసాగింపుగానే స్వతంత్ర భారతంలో ఏర్పడిన అవినీతి ప్రభుత్వాలు కుంభకోణాలతో దేశ సంపదను దోచుకున్నారని విమర్శించారు.

గతంలో దేశంపై ఉగ్రదాడి జరిగితే ప్రకటనలకే పరిమితయ్యేదని, మోదీ అధికారంలోకి వచ్చాక సర్జికల్ స్ట్రైక్స్‌తో భారత్ గట్టిగా జవాబిచ్చిందని చెప్పారు. డోక్లాం విషయంలోనూ చైనాను అంతర్జాతీయంగా ఏకాకి చేయడంలో మోదీ దౌత్యం సఫలమైందని అన్నారు. నోట్ల రద్దుతో ఇబ్బందులు ఎదురైనా ప్రజలు ప్రధాని నిర్ణయానికే మద్దతు తెలిపారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బిజెపి అధ్యక్షుడు క్రిష్ణా రెడ్డి, ఇతర నేతలు డా॥ అశ్విన్ జోహార్, డా॥ అడప ప్రసాద్, చంద్రకాంత్ పటేల్, సురేష్ జాని, జయేష్ పటేల్, దినేష్ అగర్వాల్, వాసుదేవ్ పటేల్, హెచ్.ఆర్.షా, ఓఎఫ్‌బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### అమెరికా పర్యటనలో..

అక్టోబర్ 17న రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డా॥ లక్ష్మణ్ మాట్లాడుతూ అమెరికా పర్యటన వివరాలను తెలిపారు. రెండు రోజుల బిజెపి ప్రవాస భారత్ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొనే నిమిత్తం అమెరికా వెళ్లినట్లు చెప్పారు. ఆ సమావేశాల్లో దేశ, రాష్ట్ర రాజకీయాలపై చర్చించారని అన్నారు. 2019 ఎన్నికల ఎత్తుగడలపై చర్చ జరిగిందంటూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న విప్లవాత్మకమైన చర్యలైన జీఎస్టీ, పెద్దనోట్ల రద్దు, మేకిన్ ఇండియా తదితర అనేక విషయాలు ప్రస్తావనకు వచ్చాయన్నారు.

యూపీఏ పాలన దేశ గౌరవాన్ని మంటగలిపిందని, మోదీ పాలనను చూసి గర్వపడుతున్నామని ఎన్నారైలు తెలిపినట్లు లక్ష్మణ్ చెప్పారు. మోదీ తీసుకున్న సాహసోపేతమైన చర్యలు దేశంలో ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని, అనేకమంది మేధావుల సమావేశాల్లో తెలిపారని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలతో మోదీ ప్రభుత్వం కొనసాగిస్తున్న సంబంధాలు దేశాభివృద్ధికి తోడ్పడతాయని, పెట్టుబడులు ఇతోధికంగా వస్తాయని, నిరుద్యోగ సమస్య తీరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారని అన్నారు. పేదరికంలేని, తీవ్రవాద రహిత, కులతత్వంలేని, మతతత్వంలేని, అవినీతిరహిత, పారదర్శక పాలనను తాము కోరుకుంటున్నట్లు సమావేశంలో తీర్మానించారని డా॥ లక్ష్మణ్ తెలిపారు.

అమెరికాలో అనేకమంది తెలంగాణ ఎన్నారైలు కలిశారని, రాష్ట్రం ఏర్పడితే అభివృద్ధి చెందుతుందని ఆశించామని, అయితే అవినీతి విచ్చలవిడిగా పెరుగుతున్నదని ప్రచార మాధ్యమాల ద్వారా తెలుసుకుని ఎన్నారైలు ఎంతో బాధపడుతున్నారని లక్ష్మణ్ అన్నారు. హైదరాబాద్‌లో వర్షం వస్తే రోడ్లు నదులుగా తయారవుతున్నాయని, భయంతో మా కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి క్షేమ సమాచారం తెలుసుకోవాల్సి వస్తుందని, ఇదేనా బంగారు తెలంగాణ అంటూ ప్రశ్నించారని తెలిపారు.

అనేకమంది తెలంగాణ ఎన్నారైలు బిజెపిలో చేరడానికి ముందుకు వస్తున్నారని, ఇక్కడ కూడా మోదీ తరహా పాలన కోరుకుంటున్నారని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటానికి తాము శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తామని వారు తెలిపారని డా॥ లక్ష్మణ్ అన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

# నైపుణ్యాభివృద్ధికి కొత్త పథకాలు



మోదీ ప్రభుత్వం మరో రెండు నైపుణ్య అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టింది. స్కిల్స్ అక్విజిషన్ అండ్ నాలెడ్జ్ అవేర్‌నెస్ ఫర్ లైవ్లీహుడ్ ప్రమోషన్-సంకల్ప్, స్కిల్ స్ట్రెంథనింగ్ ఫర్ ఇండస్ట్రియల్ వ్యాల్యూ ఎన్‌హాన్స్‌మెంట్-స్ట్రైవ్ అనే పథకాలు త్వరలో అమల్లోకి రానున్నాయి. సంకల్ప్‌కు రూ.4,455 కోట్లు కేటాయించారు. ఇందులో రూ.3,300 కోట్లను ప్రపంచబ్యాంకు రుణంగా ఇవ్వనుంది. స్ట్రైవ్‌కు రూ.2,200 కోట్లు కేటాయించగా, ఇందులో సగం ప్రపంచ బ్యాంకు రుణంగా ఉంటుంది. ఇందులో భాగంగా 66కుపైగా ప్రపంచస్థాయి నైపుణ్యశిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.■

# గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటులో ముందడుగు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు మండలంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు దాదాపు 498.04 ఎకరాల అటవీ, ప్రభుత్వ భూముల్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. క్షేత్రస్థాయిలో పర్యటించిన కేంద్ర గిరిజనశాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ, యూజీసీ, విశ్వవిద్యాలయాల ఉపకులపతుల బృందం ఈ ప్రాంతాన్ని ఖరారు చేసింది. దేశంలో ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని అనుప్పూర్‌జిల్లా అమర్‌కంటక్‌లో ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ఉంది. దీనికి అనుబంధ విభాగం మణిపూర్‌లో ఏర్పాటైంది. అక్కడ డిగ్రీ, పీజీ కోర్సులతో పాటు గిరిజన పరిశోధనలకు సంబంధించి ప్రత్యేక విభాగాలున్నాయి. కొత్తగా ఐటీ, ఆధునిక కోర్సుల విభాగాల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందం మూడు ప్రాంతాలను ప్రాథమికంగా ఎంపిక చేసింది. భూముల లభ్యత, మౌలిక సదుపాయాలు, గిరిజన ప్రాంత జనాభా తదితర వివరాలను అధ్యయనం చేసి... ములుగు ప్రాంతాన్ని ఖరారు చేసింది. మండల కేంద్రానికి సమీపంలోనే 512 ఎకరాల విస్తీర్ణంలో భూములు అనువుగా ఉన్నాయని గుర్తించింది.■

# అధ్యాపకులకు పెరిగిన వేతనాలు



కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకులకు మోదీ ప్రభుత్వం దీపావళి కానుకిచ్చింది. వీరికి ఏడో వేతన సంఘం సిఫార్సులను వర్తింపజేసింది. దీంతో వీరికి వేతనాలు గణనీయంగా పెరగనున్నాయి. ఈ పెరుగుదల రూ.10,400 నుంచి రూ.49,800 మధ్య (22 శాతం నుంచి 28 శాతం మేర) ఉంటుంది. పెరిగిన వేతనాలు 2016 జనవరి 1 నుంచి అమలు కానున్నాయి. దేశవ్యాప్తంగా 7.58 లక్షల మంది ఆచార్యులు, సహాయ ఆచార్యులు, ఇతరులకు లబ్ధి కలుగుతుంది.

యూజీసీ/మానవ వనరుల శాఖ నిధులు అందిస్తున్న 106 విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చుతున్న 329 విశ్వవిద్యాలయాలు, 12,912 ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలు, 119 ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. ఈ కారణంగా కేంద్రంపై రూ.1,400 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వాలపై రూ.8,400 కోట్లు భారం పడనుంది. మోదీ ప్రభుత్వ నిర్ణయంతో అధ్యాపకుల్లో సంతోషాలు వెల్లివిరిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.■

# రైల్వేల్లో వీఐపీ కల్చర్‌కు చెక్




సామాన్యుడికే పెద్ద పీట వేస్తున్న మోదీ ప్రభుత్వం రైల్వేల్లోనూ వీఐపీ కల్చర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టింది. 1981లో జారీ అయిన ప్రోటోకాల్ నిబంధనలన్నీ రద్దు చేసింది. రైల్వే బోర్డు మెంబర్లు, జనరల్ మేనేజర్లకు అందిస్తున్న వీఐపీ ట్రీట్ మెంట్‌ను రద్దు చేసింది. ఇకపై వీరు ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లలో కాకుండా స్లీపర్‌క్లాస్, త్రైర్ ఏసీల్లో ప్రయాణించి ప్రయాణికులతో మమేకమవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రైల్వే బోర్డు చైర్మన్ బోర్డు మెంబర్స్ వస్తే జనరల్ మేనేజర్స్ కచ్చితంగా వాళ్లకు స్వాగతం చెప్పాలన్న ప్రోటోకాల్‌నూ రద్దు చేశారు. ఇక సీనియర్ అధికారుల ఇళ్లలో పని చేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులు వెంటనే ఉద్యోగాల్లో చేరాలని ఆదేశాలు జారీ అయ్యాయి.■



ముఖచిత్ర కథనం

# రైతును ముంచుతున్న టీఆర్ఎస్ నిర్లక్ష్యం, భరోసానిస్తోన్న బిజెపి

• భువన

రైతు సంతృప్తిగా ఉంటేనే సమాజంలో సంతోషం వెల్లివిరుస్తుంది. ముఖ్యంగా వ్యవసాయాధారిత దేశమైన భారత్‌లో రైతు పచ్చగా ఉన్నప్పుడే సంపద సమకూరుతుంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ రైతు సౌభాగ్యమే దేశ సౌభాగ్యమంటూ 2022 నాటికి వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో అహర్నిషలు కృషి చేన్నారు. కేంద్ర ప్రభుత్వానికి విరుద్ధంగా రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ఇదే తెలంగాణ రైతుకు శాపంగా మారింది. ఆరుగాలం శ్రమించే రైతన్నకు ప్రభుత్వం నుంచి కనీస ప్రోత్సాహం కరువైంది. అమలు కాని హామీలతో కడుపునింపి.. మాయమాటలతో మోసపుచ్చి పబ్బం గడుపుకుంటున్న సీఎం కేసీఆర్‌కు కష్టాల్లో ఉన్న కర్షకుడిని ఆదుకోవాలన్న చిత్తశుద్ధి లోపించింది. కనీసం కేంద్ర పథకాలను సక్రమంగా అమలు చేయాలన్న సోయి కూడా లేకుండా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుంది. దీంతో అందరికీ అన్నం పెట్టే అన్నదాత దిగాలు పడిపోయాడు. టీఆర్ఎస్ అసమర్థతతో జూదంగా మారిన వ్యవసాయాన్ని నమ్ముకొని కష్టాల్లో కూరుకుపోతున్నాడు.

అసలే దైన్యంతో కొట్టుమిట్టాడుతున్న రైతును ఇటీవల కురిసిన భారీ వర్షాలు మరింత దీనావస్థలోకి నెట్టేశాయి. ఎంతో కష్టపడి పండించిన పంట చేతికందకుండా పోయింది. అకాల వర్షాలు మిగిల్చిన నష్టాలకు.. ఆదుకోవాలన్న ఆలోచన కూడా రాని టీఆర్ఎస్ ఉదాసీనత రైతును కష్టాల కడలిలోకి నెట్టింది. ఇటువంటి పరిస్థితుల్లో రైతును ఆదుకునేందుకు మేమున్నామంటూ బిజెపి చేపట్టిన రైతు భరోసా యాత్ర, రైతు పంచాయితీ కర్షకుల్లో విశ్వాసం నింపింది. మొద్దునిద్రపోతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తట్టిలేపింది. జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. రైతుకు భరోసానిచ్చేందుకు రాష్ట్ర బిజెపి నేతలు చేపట్టిన కార్యక్రమాలు చూద్దాం.



# రైతులను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి


వికారాబాద్ జిల్లాలో జి.కిషన్ రెడ్డి పర్యటన

రైతు భరోసా పర్యటనలో భాగంగా బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి నేతృత్వంలో బిజెపి బృందం అక్టోబర్ 14న వికారాబాద్ జిల్లాలో పర్యటించింది. ఇందులో భాగంగా కుల్కచర్ల మండలం అంతారం, ఇప్పాయిపల్లి, దోమ మండలం ఐనాపూర్, మల్లేపల్లి, దాదాపురం గ్రామాల్లో దెబ్బతిన్న పంటను సందర్శించారు. స్వయంగా రైతులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. భారీ వర్షాలకు పంటలను నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల కారణంగా చాలామంది రైతులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. రెండు, మూడు రోజుల్లో చేతికి అందనున్న పంటలు పూర్తిగా పాడవడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నష్టాన్ని అంచనా వేసి, రైతులకు భరోసా ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పంటలకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. వర్షాల కారణంగా చిన్న, సన్నకారు రైతులు ఆవేదనలో ఉన్నారని, వేసిన పంటల కోసం చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకోడానికి ఫసల్ బీమా పథకాన్ని ప్రవేశ పెట్టినా... రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అన్నదాతల దరికి చేరడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వమే ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం తామే వేయించామని చెప్పడం దారుణమని మండిపడ్డారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి, వారికి వెంటనే పరిహారం అందజేస్తే... మళ్లీ పంటలు వేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రతి మండలం, గ్రామంలో పర్యటించి నష్టం వివరాలను సేకరించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడ్ల గీత, బిజెపి జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు, జిల్లా ఇన్‌ఛార్జి పాండురెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, లీగల్ సెల్ కన్వీనర్ సాయికృష్ణ, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు నందకుమార్ యాదవ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, నాయకులు సురేందర్‌గౌడ్, బాల్‌రెడ్డి, కర్ణ, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.■

# పత్తి రైతులకు భరోసా


గద్వాల జోగులాంబ జిల్లాలో ఎన్.రాంచందర్ రావు పర్యటన

రైతు భరోసా పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు నేతృత్వంలోని బిజెపి బృందం అక్టోబర్ 13న గద్వాల జోగులాంబ జిల్లాలో పర్యటించింది. బిజెపి నేతలు జిల్లాలోని ధరూరు, మల్దకల్, గట్టు మండలాల్లో పర్యటించారు. జాంపల్లి, మార్లబీడు గ్రామాల్లో విత్తన పత్తి సాగుచేసిన రైతుల పొలాలను పరిశీలించి వారితో మాట్లాడారు. ఇప్పటికే వర్షాలతో 60 శాతం పంట దెబ్బతిందని, వచ్చే 40 శాతం పంట కూడా విత్తన పరీక్షల్లో ఫెయిలయ్యే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. ఇంత నష్టం జరిగినా ఇప్పటివరకు విత్తన కంపెనీలు తమవైపు చూడటం లేదన్నారు. విత్తనపత్తి సాగుకు బీమా లేకపోవటంతో పరిహారం కూడా అందే అవకాశం లేదని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్సీ రాంచందర్‌రావు వచ్చే ఏడాది నుంచి అన్ని రకాల పత్తి పంటలకు బీమా అందేలా కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు. అధిక వర్షాలతో జోగులాంబ గద్వాల జిల్లాలో విత్తన పత్తి రైతులకు జరిగిన నష్టం పూడ్చలేనిదని, విత్తన కంపెనీలు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విత్తన కంపెనీలతో సమావేశం ఏర్పాటు చేసి విత్తన ధరలు పెంచేలా ఒత్తిడి తెస్తామని చెప్పారు. అధైర్య పడవద్దని చెప్పేందుకే రాష్ట్రవ్యాప్తంగా రైతులను కలుసుకుంటున్నామని అయన తెలిపారు. విత్తన కంపెనీలు వచ్చే ఏడాది నుంచి కచ్చితంగా విత్తన పత్తి సాగుపై ప్రైవేటు బీమా చేయించాలని, లేకపోతే రైతుల పక్షాన బిజెపి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతుందని తెలిపారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు వెంకటరమణి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రమాదేవి, నేతలు దేవమ్మ, దుల్లయ్య, జనార్ధన్, ఆశోక్, కార్యకర్తలు ఉన్నారు.■



నేను, నా దేశం – ఈ రెంటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది. – డా॥ బి.ఆర్.అంబేద్కర్

# బీమా కట్టినా పరిహారం ఇవ్వరా..?

అకాల వర్షాలతో నష్టపోయిన రైతుకు మనోధైర్యం కల్పించేందుకు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నేతలు అక్టోబర్ 14న కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. రైతులతో స్వయంగా మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. జిల్లాలోని తిమ్మాపూర్, మానకొండూర్, సైదాపూర్, హుజురాబాద్, వీణవంక, కేశవపట్నం మండలాల్లో దెబ్బతిన్న పంటలను సందర్శించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ధైర్యం కల్పించి పరిహారం అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చింతల రాంచంద్రారెడ్డి విమర్శించారు. కరీంనగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో జిల్లాలోని అనేక గ్రామాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. 90 వేల ఎకరాల పంటకు నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. పంట నష్టం జరిగి 5 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ మంత్రులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు సైతం జరిగిన నష్టంపై విచారించలేదన్నారు. అనేక మంది రైతులు ఫసల్ బీమా కింద డబ్బులు కట్టినా రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించడం లేదన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామంటున్న ప్రభుత్వం ఇప్పటివరకు నష్టం సర్వే చేయించకపోవడం సరికాదన్నారు. గతేడాది జరిగిన పంట నష్టంపై బిజెపి తరపున పరిహారం కోసం ప్రభుత్వంను అసెంబ్లీలో నిలదీయగా పరిహారం అందిందన్నారు. ■



కరీంనగర్ జిల్లాలో చింతల రామచంద్రారెడ్డి పర్యటన



# పంటనష్టంపై రైతుల ఆందోళన

అక్టోబర్ 14న మాజీ ఎమ్మెల్యే యెండెల లక్ష్మీనారాయణ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధి బృందం రంగారెడ్డి జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించింది. షాద్‌నగర్ నియోజకవర్గంలోని రైతులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వేసిన పత్తి పంట అకాల వర్షానికి దెబ్బ తినడంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. చేతికొచ్చిన పంట కళ్లముందే దెబ్బతినడంతో పత్తి దిగుబడిపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భారీగా పత్తి పంట నష్టపోయిందని తెలుసుకొన్న యెండల ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, రాష్ట్ర కార్యదర్శి షేరి నర్సింగ్ రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహా రెడ్డి తదితరులు ఉన్నారు.



రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో యెండల లక్ష్మీనారాయణ పర్యటన

అక్టోబర్ 16న నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం లక్కంపల్లి తల్వేద గ్రామం, రెంజల్ మండలాల్లో పర్యటించిన యెండల రైతులను కలిసి పంట ఎంత మేరకు నష్టం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. వరి నేలవాలడంతో సగానికి సగం పంటకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. ధాన్యం గింజలు పక్వం చెందితే మొలకొస్తుందని గింజ పాలుపోసుకునేదశ ఉంటే నీళ్లలోనే ముక్కిపోతుందని రైతులు ఆందోళన చెందారు. రైతులను అన్నివిధాలా ఆదుకుంటామని యెండల వారికి భరసానిచ్చారు. ■



# ఫోటోలను వ్యవసాయాధికారులకు అందజేయాలి

నిజామాబాద్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో బిజెపి బృందం పర్యటించి జరిగిన నష్టం వివరాలను తెలుసుకుంది. ఈ బృందంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ ఎస్.మల్లారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు పుష్పలీల, అల్జాపూర్ శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నర్సింహ నాయుడు తదితరులు ఉన్నారు. నష్టపోయిన రైతులను పరామర్శించి వారిలో భరోసా నింపే ప్రయత్నం చేశారు.







కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి నల్గొండ జిల్లాలోని అనంతారం, కొత్తపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా రైతులకు వరంలాంటిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు రుణం పొందిన రైతులు పాస్ పుస్తకాల జిరాక్స్, అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాల్లో రైతులు నిలబడి ఉన్న ఫోటోలను వ్యవసాయాధికారులకు వెంటనే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి నల్గొండ జిల్లా కట్టగూరు మండలం మునుకుంట్ల, ఈదులూరు, కల్మెర తదితర గ్రామాలను సందర్శించి రైతులను పరామర్శించారు. బిజెపి, కిసాన్ మోర్చా నేతలు పాల్గొన్నారు. ■

## గమనిక

పాఠకుల సౌలభ్యం కోసం జనసందేశ్ పక్ష పత్రిక ఈ-మ్యాగజైన్ రూపంలోనూ అందుబాటులోకి వచ్చింది. **http://www.bjptelangana.org/** వెబ్‌సైట్‌లో లాగిన్ అయి జనసందేశ్(ఈ-బుక్) ట్యాబ్‌ను ప్రెస్ చేస్తే గత 10 సంచికలకు సంబంధించిన తేదీలు కనిపిస్తాయి. కావాల్సిన సంచికను ఎంచుకొని క్లిక్ చేస్తే ఈ-మ్యాగజైన్ తెరుచుకుంటుంది. అవసరమైతే పాఠకులు ఈ ఈ-మ్యాగజైన్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తర్వాత కూడా చదువుకోచ్చు.

-ఎడిటర్



రైతు సమన్వయ సమితిలను రద్దు చేయాలని, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అక్టోబర్ 13న నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, నూకల వెంకటనారాయణ రెడ్డి, సాంబయ్య, కిసాన్ మోర్చా నతలు వెంకటేశం, కొటూరు శ్రీనివాస్ రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మహాద్భుతాలను సాధించడానికి దృఢ నమ్మకం మూలం. - స్వామి వివేకానంద

వర్తమానం

# రైతు ఏడిస్తే కేసీఆర్ పట్టించుకోరా..?

మూడేళ్లుగా సాగునీరందక రాష్ట్రంలో రైతు ఏడుస్తుంటే, టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాత్రిళ్లు సూర్యుడిని, పగలు చీకటిని చూపించే వ్యక్తని విమర్శించారు. చేసేది చెప్పడు, చెప్పింది చేయడంటూ ఎద్దేవా చేశారు. మురళీధర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అక్టోబర్ 15న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 'రైతు పంచాయతీ' కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మురళీధర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 4000మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం భరోసా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. తెల్లబంగారం(పత్తి) అమ్మడానికి వస్తే నల్లబంగారం అవుతోందని, పండించిన కూరగాయలను అమ్ముకోవాలంటే 8-12శాతం కమీషన్ దళారులకే పోతుందని చెప్పారు. నకిలీ విత్తనాలు తయారు చేస్తూ పట్టుబడ్డవారు ఎవరూ జైల్లో లేరని వీళ్లంతా టీఆర్ఎస్ తొత్తులని ఆరోపించారు. కాంగ్రెస్, టీఆర్ఎస్‌లు రెండూ రైతు వ్యతిరేక పార్టీలని విమర్శించారు. పోలీసుస్టేషన్లు, రైల్వేస్టేషన్లలో ఉండే దొంగల ఫొటోల్లో ఉన్న వ్యక్తులు ఇప్పుడు టీఆర్ఎస్‌లో ఉన్నారని ఆరోపించారు.



నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపడుతోందని, పథకాలు ప్రవేశపెడుతోందని అన్నారు. కేంద్ర పథకాలను అమలు చేయడంలోనూ టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఆపత్కాలంలో రైతులను ఆదుకునే ఫసల్ బీమా యోజనలో రైతులను చేర్పించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఫలితంగా రైతులకు పంట బీమా లభించక తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. రైతులకు నేల నాణ్యతను తెలిపే భూసార కార్డులను మోదీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. అయితే ఈ భూసార పరీక్షలను నిర్వహించడంలోనూ టీఆర్ఎస్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు.

కేంద్రంలో నరేంద్ర మోదీ వచ్చిన తర్వాతే దేశవ్యాప్తంగా యూరియా కొరత తీరిందన్నారు. వేపపూత పూయడం ద్వారా యూరియా పక్కదారి పట్టకుండా కళ్లెం వేసిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో వ్యవసాయాభివృద్ధి అధికంగా ఉందని తెలిపారు. మధ్యప్రదేశ్‌లో 22 శాతం వృద్ధిరేటుతో వ్యవసాయం కొత్తపుంతలు తొక్కుతుందని అన్నారు. తెలంగాణలో మాత్రం సీఎం కేసీఆర్ ఒంటెత్తు పోకడలు, టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో వ్యవసాయాభివృద్ధి నత్తనడకన సాగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మురళీధర్ రావు ఇబ్రహీంపట్నం పెద్దచెరువును పరిశీలించారు. చెరువు నుంచి సభావేదిక వరకు 3వేల మందితో భారీ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహా రెడ్డి, కొత్త అశోక్ గౌడ్, సత్య కృష్ణం రాజు, కొప్పు భాషా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### తానూరులో..

అక్టోబర్ 17న నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలోని తానూరులో మురళీధర్ రావు రైతు పంచాయితీ నిర్వహించారు. రైతుల కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించడానికి బిజెపి 'రైతు పంచాయితీ' నిర్వహిస్తుందన్నారు. గోదావరి జలాలతో ముథోల్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం నేపథ్యంలో ఎడ్లబండ్లతో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్ రావు, నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు డా॥ రమాదేవి, బిజెపి, కిసాన్ మోర్చా నేతలతో పాటు రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



-జనసందేశ్ ప్రతినిధి

వర్తమానం

# ఎస్సెల్బీసీపై కేసీఆర్ నిర్లక్ష్యం

కొత్త ప్రాజెక్టులు, కొత్త ఆకృతులు, అంచనాలు వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు.. ఎస్సెల్బీసీ పనులకు నిధులివ్వడానికి మాత్రం మనసొప్పడం లేదని బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. నిధులు ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కేసీఆర్ కొత్త ప్రాజెక్టుల రూపకల్పనకే పరిమితమయ్యారని విమర్శించారు. నల్గొండ జిల్లా ప్రజల ఫ్లోరైడ్ కష్టాలు తీర్చే ఎస్సెల్బీసీ పనులు ఆగిపోయి ఐదు నెలలు గడిచినా సీఎంకు పట్టడం లేదని మండిపడ్డారు. అక్టోబర్ 16న ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, చింతల రాంచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్ధన్‌రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు నాగం శశిధర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సాంబమూర్తి, మనోహర్ రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, మేడిపూర్ మల్లేశ్వర్ తదితరులతో కూడిన బిజెపి ప్రతినిధి బృందం ఎస్సెల్బీసీ ప్రాజెక్టును సందర్శించింది. ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ పరిధిలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ టీ-1, టీ02) సొరంగ మార్గం పనులను, దోమలపెంటలో టెన్నెల్-1 ఇన్‌లెట్లోకి సుమారు కిలోమీటరు వెళ్లి పరిశీలించింది. మన్నెవారిపల్లి టన్నెల్-1 ఔట్‌లెట్, నక్కలగండి రిజర్వాయర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సెల్బీసీ మొదటి దశ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా యంత్రాలు పాడై పనులు నిలిచిపోయాయన్నారు. ఇది జరిగి ఐదు నెలలవుతున్నా ప్రభుత్వానికి సోయి లేదన్నారు. ఈ పనులు పూర్తయితే నల్గొండ, హైదరాబాద్ ప్రాంతాలకు సొరంగం ద్వారా నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతోపాటు నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాలకు సాగునీరు అందించవచ్చన్నారు. తక్కువ నిధులు, తక్కువ సమయంలోనే సొరంగం నిర్మాణానికి అవకాశం ఉన్నా ప్రభుత్వం మూడున్నరేళ్లుగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కమీషన్ల కోసమే ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు చేపడుతోందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న పాత ప్రాజెక్టులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం



చేస్తోందని మండిపడ్డారు. ఎస్ఎల్బీసీ పనులను తానే కుర్చీ వేసుకొని కూర్చుని పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నాగర్‌కర్నూలు, నల్లగొండ జిల్లాల్లో 3 లక్షల ఎకరాలకు సాగు నీరందించే ఈ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తే ఇప్పట్లో పూర్తయ్యేలా కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పుడు పూర్తవుతుందోనని ఫ్లోరైడ్ బాధితులు ఆశగా ఎదురు చూస్తున్నా ప్రభుత్వంలో మాత్రం చలనం లేదని విమర్శించారు. దేవాదుల, ఎస్సారెస్పీ వరద కాలువ, మిడ్‌మానేరు, నెట్టెంపహాడు, బీమా, కల్వకుర్తి ప్రాజెక్టులను ప్రభుత్వం పక్కన పెట్టిందని విమర్శించారు. ఎస్సెల్బీసీ సమస్యపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ప్రాజెక్టు నత్తనడక గురించి సీఎం, గవర్నర్‌ను కలిసి వివరిస్తామని చెప్పారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



**మహిళా మోర్చా వ్యవస్థాపకురాలు విజయరాజే సింధియా జయంతి సందర్భంగా అక్టోబర్ 12న రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా నేతలు సింధియా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.**



అక్టోబర్ 15న వైట్ కేన్ డే సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అంధులకు బ్లైండ్ స్టిక్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ ఎస్. మల్లారెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతిని నిరూపిస్తానంటూ సీఎం కేసీఆర్‌కు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు డా॥ నాగం జనార్ధన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. లేఖను ప్రదర్శిస్తున్న నాగం జనార్ధన్ రెడ్డి.



కేరళలో 120 మంది బిజెపి కార్యకర్తలను హత్య చేసినందుకు నిరసనగా అక్టోబర్ 11న సీపీఎం పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసిన మహబూబాబాద్ జిల్లా బిజెపి నాయకులు



కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ బిజెపి అద్వర్యంలో అక్టోబర్ 11న ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ సీ.హెచ్.హనుమంత రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతరావు, శ్రీధర్, శ్రీకర్ రావు, సూర్యరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి విజిత్ వర్మ, వేణుగోపాల్, రాంరెడ్డి, మల్లేష్, అనిల్ వాసు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు అక్టోబర్ 13న కూకట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను పరిశీలించిన వారిలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి విజిత్ వర్మ, డివిజన్ అధ్యక్షుడు సూరి హరిబాబు, అనిల్ వాసు, ఉదయ్, వినోద్, వినయ్, తదితరులు ఉన్నారు.



ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వేపకుట్ల గ్రామంలో అక్టోబర్ 15న టీడీపీ, వైసీపీ, సీపీఎం పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయప్రతాప్, జిల్లా కార్యదర్శి కోటెరు మోహన్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు.



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం యూసుఫ్‌గూడ డివిజన్‌లో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బిజెపి నేతలు



అధికార టీఆర్ఎస్‌కు చెందిన వార్డు మెంబర్ వరికోల్ లక్ష్మీతో పాటు 50 మంది ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు అక్టోబర్ 17న బిజెపి వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.

వర్తమానం

# నాసిరకం చైనా మందులకు కళ్లెం

ఔషధ ఉత్పత్తుల విషయంలో చైనాపై ఆధారపడటాన్ని తగ్గించాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో డోక్లాం లాంటి ప్రతిష్టంభనలు ఎదురైనా... దేశ ఆరోగ్య రంగం ప్రభావితం కాకుండా ముందస్తు చర్యలకు రంగం సిద్ధంచేసింది. చైనా సంస్థలు నాసిరకం ఔషధ ఉత్పత్తులను కుప్పలు తెప్పలుగా కుమ్మరించకుండా, నాణ్యమైన ఉత్పత్తులే రోగులకు అందేలా చూడనుంది. వీటికి సంబంధించి ఔషధ నియంత్రణ సంస్థలతో కలిసి ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రణాళికలు రచించింది. విదేశీ ఔషధ సంస్థల కర్మాగారాల్లో తరచూ తనిఖీలు.. రిజిస్ట్రేషన్, అనుమతుల రుసుముల పెంపు.. ముడి పదార్థాల సేకరణపై కఠిన నిబంధనలు.. దిగుమతి సుంకం పెంపు, సరఫరాదారుల విక్రయాల గొలుసుపై నిఘా తదితర వరుస చర్యలను ప్రతిపాదించింది.

ప్రస్తుతం వైద్య పరికరాలు, ఔషధాలతో పాటు ముడి ఔషధ పదార్థాలలో (ఏపీఐల్లో) 70



నుంచి 80 శాతం వరకూ చైనా నుంచి దిగుమతి అవుతున్నాయి. దీంతో చైనాతో ద్వైపాక్షిక సంబంధాలు ఒడిదొడుకులకు లోనైతే తీవ్ర ఔషధ కొరత ఏర్పడే ముప్పుంది. ముడి ఔషధాల విషయంలో చైనాపై అతిగా ఆధారపడొద్దని 2014లోనే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ హెచ్చరించారు. రెండు దేశాల మధ్య తలెత్తే ఉద్రిక్త పరిస్థితులు ప్రజారోగ్య విభాగాలను సంక్షోభంలో పడేసే ముప్పుందని అప్రమత్తం చేశారు. దీంతో భారత్‌లో ఏపీఐ ఉత్పత్తికి ఊతమిచ్చే విధాన రూపకల్పనకు కేంద్రం ఓ నిపుణుల కమిటీని ఏర్పాటుచేసింది.

'వచ్చే నెల నుంచే తనిఖీలు మొదలు పెట్టాలని ప్రణాళికలు రచిస్తున్నాం. రుసుముల పెంపు కోసం ఔషధాలు, సౌందర్య ఉత్పత్తుల నిబంధనల్లో కేంద్రం మార్పులు చేస్తుంది'అని భారత ఔషధ నియంత్రణ సంస్థ డైరెక్టర్ జనరల్ జీఎన్ సింగ్ స్పష్టంచేశారు. చైనా నుంచి దిగుమతయ్యే ఏపీఐకి రవాణా ఖర్చులు కలిపినప్పటికీ.. దేశీయ ఉత్పత్తి కంటే 15 నుంచి 20 శాతం తక్కువ ధరకే అందుబాటులోకి వస్తోంది. దీంతో దిగుమతి వైపే పరిశ్రమలు మొగ్గుచూపుతున్నాయి. అయితే ప్రభుత్వ చర్యలు అమలులోకి వస్తే.. చాలా మంది నాసిరకం విదేశీ వ్యాపారులు తప్పుకొంటారని, ఫలితంగా భారత పరిశ్రమలకు ప్రయోజనం చేకూరుతుందని పాలీ మెడిక్యూర్ ఎండీ హిమాంషు బైద్ తెలిపారు. రూ.లక్ష కోట్ల విలువైన మన ఔషధ పరిశ్రమలో ఏపీఐ వాటా పది శాతం వరకూ ఉంటుంది.

-జనసందేశ్ ప్రతినిధి




ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు కొమురం భీం 77వ వర్థంతి సందర్భంగా బిజెపి వరంగల్ అర్బన్ జిల్లాలో కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతో పాటు బిజెపి, గిరిజన మోర్చా నాయకులు పాల్గొన్నారు.

ధన్వంతరీ జయంతి పురస్కరించు కొని అక్టోబర్ 18న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్య క్రమంలో మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, సీనియర్ నాయకుడు బద్దం బాల్‌రెడ్డితో పాటు బిజెపి, మెడికల్ సెల్ నేతలు, కార్యకర్తలు.





సాధారణంగా విజ్ఞులు వింటారు, మేధావులు మాట్లాడుతారు, మూర్ఖులు వాదిస్తారు.

ముఖాముఖి



# నరేంద్ర భాయ్‌తో గుజరాత్ ప్రజల అనుబంధం ప్రత్యేకం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌కు గర్వకారణమని, ఆయన రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని తాము పట్టుబట్టడంలో తప్పేమిటని ప్రశ్నిస్తున్నారు గుజరాత్ బిజెపి అధ్యక్షుడు జితు వఘాని. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం తమ శక్తికొద్దీ ప్రయత్నిస్తున్నామని కానీ 'నరేంద్ర భాయ్'తో గుజరాత్ ప్రజల అనుబంధం ప్రత్యేకమైనదని ఆయన ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఈ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూ పాఠం:

**ప్ర: ఈ ఎన్నికలకు బిజెపి ఎటువంటి ప్రణాళికలు తయారు చేస్తోంది?**

**జ:** బిజెపి కేవలం ఎన్నికల సమయంలోనే పనిచేయదు. ఏడాదిలో 365 రోజులూ మేము ప్రజలతోనే కలిసి ఉంటాం. గుజరాత్‌లో అభివృద్ధి రాజకీయాలకు పెరుగుతున్న ఆదరణే మాకు అతిపెద్ద సానుకూలాంశం. 1995 నుంచి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు, కేశుభాయ్ ప్రభుత్వం కానివ్వండి, నరేంద్ర మోదీ ప్రభుత్వం కానివ్వండి, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్ళాయి.

**ప్ర: మీకు 150 సీట్లు ఖాయమని నమ్మకంగా ఉన్నారా?**

**జ:** 2014 లోక్‌సభ ఎన్నికల్లో మేము మొత్తం 26 స్థానాలూ గెలుచుకున్నాం. 165 అసెంబ్లీ స్థానాల్లో ఆధిక్యత సంపాదించాం. అందుకే 150కి పైగా సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కాంగ్రెస్ లేని భారత్‌ను ప్రజలు కోరుకుంటున్నారు. ఇది మా అహంకారం కాదు, ఆత్మవిశ్వాసం.

**ప్ర: బిజెపి నిజంగానే అంత కష్టపడి ఉంటే, ప్రజాదరణ మీద అంత నమ్మకం ఉండి ఉంటే ఎన్నికల ప్రచారానికి ప్రధానిపై ఆధారపడవలసిన అవసరం ఏమిటి?**

**జ:** ప్రతి ఎన్నికలకు ప్రచారంలో పార్టీ కేంద్ర నాయకత్వం పాల్గొంటుంది. నరేంద్ర భాయ్ గుజరాత్‌కే గర్వకారణమైన వ్యక్తి. ఆయన ఎన్నికల ప్రచారానికి రావాలని మేము పట్టుబట్టడంలో తప్పేముంది? ఆయన ఎప్పుడు వచ్చినా గుజరాత్ లాభపడుతుంది. విజయం కోసం మేము చేయాల్సింది చేస్తాం, కాని నరేంద్ర భాయ్ రాక గుజరాత్ ప్రజల్లో కలిగించే స్పందన ప్రత్యేకమైనది.

**ప్ర: రాహుల్ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటామని భావిస్తున్నారా?**

**జ:** మా దృష్టిలో ఆయన మాకు పోటీయే కాదు. ఆయన ఎక్కడ ప్రచారం చేస్తే అక్కడ కాంగ్రెస్ ఓడిపోతుంది. ఆయనకు భారతీయ సంస్కృతి తెలియదు.

**ప్ర: బిజెపిని ఓడిస్తామంటున్న హార్దిక్ పటేల్, అల్పేష్ ఠాకూర్, జిగ్నేష్ మేవానిల సంగతేమిటి?**

**జ:** వాళ్ళు స్వార్థ ప్రయోజనాలతో, వ్యక్తిగత లక్ష్యాలతో వాళ్ళు రాజకీయాలు చేస్తున్న వ్యక్తులు, వారి వెనుక ఉన్నది కాంగ్రెస్సే. వాళ్ళు మాట్లాడేది కాంగ్రెస్ భాష.

**ప్ర: అనేక ప్రాంతాల్లో బిజెపి గౌరవ యాత్రకు నిరసనలు ఎదురయ్యాయి?**

**జ:** ఐదుగురు వ్యక్తులు మీడియా దృష్టిలో పడటం కోసం చేసే నినాదాలు నిరసన అనిపించుకోవు.

**ప్ర: సోషల్ మీడియాలో 'వికాస్ గండో థాయో చే' (వెర్రితలలు వేసిన అభివృద్ధి) పేరిట బిజెపి చెబుతున్న అభివృద్ధిని ఎగతాళి చేస్తూ ప్రారంభమైన ఉద్యమం బాగా ప్రాచుర్యం పొందినట్లు కనిపిస్తోంది?**

**జ:** అది కేవలం సోషల్ మీడియాకు, ప్రత్యేకంగా బిజెపి ప్రత్యర్థుల సోషల్ మీడియా బృందాలకు మాత్రమే పరిమితం. గుజరాత్ బిజెపియే కాదు, గుజరాత్ ప్రజానీకం కూడా దాన్ని పట్టించుకోవడం లేదు. అది కేవలం ఒక వికృత చేష్ట తప్ప మరేమీ కాదు.

**ప్ర: రాష్ట్రంలోని విజయ్ రూపాని ప్రభుత్వం గత ఏడాది కాలంలో అనేక రాయితీలు, పథకాలు ప్రకటించింది. తాజాగా పెట్రోలు, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇవన్నీ ఎన్నికల్లో విజయం కోసం కాదా?**

**జ:** కచ్చితంగా కానేకాదు. విజయ్ భాయ్ ప్రభుత్వం గత ఏడాది కాలంలో 474 నిర్ణయాలు తీసుకుంది. అవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం తీసుకున్నవే.

–జనసందేశ్ ప్రతినిధి




# మెట్రోతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం

**మెట్రో రైళ్లు ప్రజల సమయాన్ని, ధనాన్ని ఆదా చేసేలా ఉండాలని కేంద్ర పట్టణాభివృద్ధి వ్యవహారాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి అన్నారు. సింగపూర్, హాంకాంగ్‌ల్లో మాదిరిగా మనదేశంలోనూ మెట్రో రైళ్లు నగరాల అభివృద్ధికి దోహదపడాలని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ మెట్రో రైలు తొలిదశ ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా మెట్రో రైళ్ల వ్యవస్థపై ఆయన ఓ తెలుగు దినపత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూ జనసందేశ్ పాఠకుల కోసం.**

**ప్ర: చిన్నచిన్న పట్టణాల్లో కూడా మెట్రో రైళ్ల నిర్మాణం ఫ్యాషన్‌గాను, ట్రెండ్‌గానూ మారుతోంది. ఇది సరైనదేనంటారా?**

**జ:** మెట్రో రైళ్లపై ఆసక్తి పెరుగుతున్న మాట నిజమే. ఈ వ్యవస్థను ప్రణాళికాబద్ధంగా నిర్మించేందుకే నూతన మెట్రో రైలు విధానం-2017ను కేంద్రం రూపొందించింది. మెట్రో రైలు ప్రాజెక్టు చేపట్టాలంటే ముందుగా సమగ్ర ప్రణాళిక (కాంప్రిహెన్సివ్ మొబిలిటీ ప్లాన్) ఉండాలి. ఎలాంటి రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నా అక్కడి రవాణా డిమాండ్, వాహనదారుల సంఖ్య, నగర సామర్థ్యం, సులభంగా మెట్రో వ్యవస్థను అమలు చేసేందుకు ఉన్న అవకాశాలతో పాటు నిర్మాణ వ్యయం ఎంతవుతుందో కూడా అధ్యయనం చేస్తాం. ఆయా అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఎలాంటి వ్యవస్థ అనువుగా ఉంటుందో నిర్ణయం తీసుకుంటాం.

**ప్ర: ఆర్టీసీ తదితరాలు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి కదా? మెట్రో కోరుకుంటున్నవారికి ముందుగా వాటినేమైనా సూచిస్తున్నారా?**

**జ:** పట్టణాభివృద్ధి, పట్టణ రవాణా వ్యవస్థలు విడదీయలేని అంశాలు. నగర రవాణా వ్యవస్థ, అక్కడి పట్టణీకరణ అంశాలు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనివి. ప్రజారవాణా వ్యవస్థ ఎలా ఉండాలో నూతన విధానానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టు వైపు మొగ్గుచూపి కేంద్ర సాయాన్ని కోరుకుంటే వారు కోరే విధానంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలి. వాటిని సమీక్షించి అక్కడి స్థితిగతులు, రవాణా అవసరాలకు సరిపోయే, నిర్మాణ వ్యయం తక్కువయ్యే విధానాన్ని అనుసరించాలి.

**ప్ర: సబర్బన్ రైళ్లు, ఆర్టీసీ తదితర వ్యవస్థల మధ్య అనుసంధానం (ఇంటర్ మోడల్ ఇంటిగ్రేషన్) అనివార్యమవుతోంది. వాటన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే ఆలోచనేమైనా ఉందా?**

**జ:** పట్టణ ప్రాంత రవాణా వ్యవస్థలైన సబర్బన్ రైళ్లు, బస్సులు ఇతర రవాణా వ్యవస్థల మధ్య అనుసంధానం తప్పనిసరి. అనుసంధానం చేపడతామంటూ ఆయా వ్యవస్థలు ఒప్పందంపై సంతకాలు చేయాలి. కేంద్ర ప్రభుత్వ సాయంతో భవిష్యత్తులో చేపట్టే అన్ని మెట్రో ప్రాజెక్టులకు వివిధ రవాణా వ్యవస్థల ఛార్జీలు, నిర్వహణ, సాంకేతిక అంశాల్లోనూ అనుసంధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకు రావాలి.

**ప్ర: ప్రజలకు మెట్రో ఉపయుక్తం కావాలంటే చివరి మైలురాయి వరకు అనుసంధానం (లాస్ట్ మైల్ స్టోన్ కనెక్టివిటీ) అవసరం కదా?**

**జ:** భవిష్యత్తులో చేపట్టబోయే అన్ని మెట్రో ప్రాజెక్టుల్లో చివరి గమ్యస్థానం నుంచి ఐదు



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. - దీన్‌దయాళ్జీ

కిలోమీటర్ల పరిధిలోని అన్ని ప్రాంతాలూ చివరి మైలురాయికి అనుసంధానం చేయాలి. ఫీడర్ సిస్టం నుంచి పరిసర ప్రాంతాలన్నీ మెట్రో స్టేషన్లకు కలిపేలా ప్రతిపాదనలు రూపొందించాలి. పాదచారుల మార్గాలు, మోటారు వాహన సహాయం లేకుండా ఈ మార్గాలతో కలిసే దారులు, ఇతర రవాణా మార్గాలన్నీ సమగ్రంగా అనుసంధానమయ్యేలా ప్రతిపాదనలున్న మెట్రోలకే కేంద్రం సాయం అందిస్తుంది.

**ప్ర: దీర్ఘకాలం పాటు మనగలిగే మెట్రో ప్రాజెక్టులు సైతం జైకా నుంచి రుణాలు తీసుకునేందుకు ప్రయాణికుల సంఖ్యను భారీగా పెంచి చూపుతున్నాయి. ఈ విధానం దేశాన్ని రుణభారంలోకి నెట్టడం కాదా?**

**జ:** మెట్రో రైలు ప్రాజెక్టు ఆమోదం పొందాలంటే సామాజికంగా, ఆర్థికంగా, పర్యావరణపరంగా దీర్ఘకాలిక మనుగడ సాధించగలదని స్పష్టం కావాలి. మెట్రో తరహా నగర రవాణా ప్రక్రియ అక్కడి ఆర్థిక వ్యవస్థను ఒక కుదుపు కుదిపినట్లుగా బలోపేతం చేస్తుంది. ప్రయాణానికి పట్టే సమయం, ప్రయాణ వ్యయం తగ్గటం, ఉత్పాదకత పెరుగుదల నమోదవుతుంది. కాలుష్యం, ప్రమాదాలు తగ్గడం గుణాత్మకమైన సామాజిక మార్పునకు దోహదపడతాయి. సింగపూర్, హాంగ్‌కాంగ్ తదితర ప్రాంతాల్లో నగర రవాణా సౌకర్యాలు పెరిగినప్పుడు అవి ఆర్థికంగా మరింత పుంజుకోవడమే ఇందుకు ఉదాహరణ.

**ప్ర: మెట్రో ప్రాజెక్టులు లాభదాయకం కావాలంటే ఎలాంటి వ్యూహం ఉండాలి?**

జ: నూతన మెట్రో విధానం ప్రకారం, ప్రాజెక్టులు ఆర్థిక భారాన్ని అధిగమించాలంటే ప్రయాణికుల నుంచి వచ్చే ఆదాయం కన్నా ఆర్థిక కార్యకలాపాలను వృద్ధి చేయటం ద్వారా వచ్చే ఆదాయాలను మరింతగా పెంచుకోవాలి. స్టేషన్లు, కేటాయించిన స్థలాలను అభివృద్ధి చేసుకోవాలి. నిర్మాణ, నిర్వహణ వ్యయాలను తగ్గించుకుని ప్రామాణీకరణ విధానాల ద్వారా ఆర్థిక భారం నుంచి తప్పించుకోవాలి. మెట్రో రైళ్లను నడిపే సంస్థల ఆర్థిక పరిపుష్టి కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థల నుంచి హామీలివ్వాలి.

**ప్ర: ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మెట్రో ప్రాజెక్టులకు మాత్రమే జైకా లాంటి సంస్థలు రుణాలు ఇస్తున్నాయి. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్టులకు రుణాలు ఇప్పించటంలో దౌత్యపరమైన మీ అనుభవాన్ని వినియోగిస్తారా?**

**జ:** మెట్రో సహా వివిధ ప్రాజెక్టులకు సార్వభౌమ రుణాల (సావరిన్ లోన్స్) ఇప్పించటంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం (డిపార్టుమెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్) నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. జైకా లాంటి సంస్థలు రుణాలిస్తే మాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ప్రపంచ బ్యాంకు ప్రత్యేకంగా ఐఎఫ్‌సీ ద్వారా రుణాలు అందజేస్తోంది.

**ప్ర: ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా నిధులు వెచ్చిస్తున్నప్పటికీ పాదచారుల మార్గాలు, ఆకాశ మార్గాలు, మెట్రో స్టేషన్లలో వ్యాపార సంస్థలు (స్ట్రీట్ ఫర్నిచర్)కు అవకాశం కల్పించటం లేదు?**

**జ:** భవిష్యత్తులో రాబోయే మెట్రో ప్రాజెక్టులన్నింటిలోనూ పాదచారుల మార్గాలు, మోటారు వాహన సాయం లేకుండా చేరే మార్గాలు, దివ్యాంగులకు అవసరమైన వసతులు, పార్కింగ్ స్థలాలు, ఫీడర్ సర్వీసుల అంశాలతో సమగ్రమైన లే అవుట్ ప్రతిపాదనలు రూపొందించటం తప్పనిసరి.

**ప్ర: ప్రజా రవాణా కల్పించడం ప్రభుత్వ బాధ్యత. పీపీపీ ప్రాజెక్టులను ప్రోత్సహించడం ప్రభుత్వం ఈ బాధ్యత నుంచి తప్పించుకోవడం కాదా?**

**జ:** పీపీపీ విధానంలో ప్రాజెక్టులు చేపట్టటం ద్వారా ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేస్తున్నాయి. సౌకర్యాలు కల్పిస్తున్నాయి. పీపీపీతో సామర్థ్యం పెరుగుతుంది. ఔత్సాహిక కార్యకలాపాలు స్ఫూర్తిమంతంగా నెరవేరటంతోపాటు సరికొత్త ప్రక్రియల ద్వారా ఆర్థిక సాయం చేకూరుతోంది.

**-ఈనాడు సౌజన్యంతో**



బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలని కోరుతూ అక్టోబర్ 17న జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా నేతలు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అంబోజి జగదీశ యాదవ్, కటకం నర్సింగ్ రావు, మట్ట జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ నగర పంచాయితీలో రోడ్లు నిర్మించాలని కోరుతూ అక్టోబర్ 6న బాలాపూర్‌లో బిజెపి నేతల ధర్నా, రాస్తారోకో.







మనమాట

# హెచ్ఎమ్‌డీఏ పటిష్టతకు లక్ష్మన్ సూచనలు

**హైదరాబాద్‌ను విశ్వనగరం చేస్తానన్న కేసీఆర్ ప్రకటనలు అమలుకు నోచుకోవడం లేదు. దీంతో నగరంలో అడుగడుగునా సమస్యలు తాండవిస్తున్నాయి. భాగ్యనగరం అభివృద్ధికి కీలకమైన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎమ్‌డీఏ)ని నిర్వీర్యం చేయడంతో అభివృద్ధి అటకెక్కింది. ఈ నేపథ్యంలో హెచ్ఎమ్‌డీఏను పటిష్ట పర్చడానికి సూచనలిస్తూ సీఎం కేసీఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ లేఖ రాశారు. జనసందేశ్ పాఠకులకు ఆ లేఖను ప్రచురిస్తున్నాం.**

**–జనసందేశ్ ప్రతినిధి**

**ఆర్యా!**

విషయం: అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ అభివృద్ధికై హెచ్ఎమ్‌డీఏను పటిష్టపర్చడంపై సూచనలు.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎమ్‌డీఏ) ఎలాంటి దురవస్థలో ఉందో మీకు తెలియనిది కాదు. గత దశాబ్దకాలంగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు తమ అవసరాల నిమిత్తం హెచ్ఎమ్‌డీఏను పూర్తిగా వాడుకొని సంస్థను నిర్వీర్యం చేశారు. ఫలితంగా హెచ్ఎమ్‌డీఏ ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మౌలికవసతుల కొరత, అసంపూర్తి ప్రాజెక్టులు, నిధుల కొరత, సిబ్బంది కొరత వీటన్నింటికీ మించి సమర్థవంతమైన పాలన వ్యవస్థ లేకపోవడం హెచ్ఎమ్‌డీఏ బలహీనపడడానికి కారణం. ఈ నేపథ్యంలో హెచ్ఎమ్‌డీఏకు సంబంధించిన విషయాలను మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

① గత స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా డీపీఎమ్ఎస్‌లో సాధించిన ఫలితాలకు గాను హెచ్ఎమ్‌డీఏకు ఎక్సెలెన్స్ అవార్డు ప్రకటించారని వార్తాపత్రికల్లో చూసి ఆశ్చర్యపోయాను. అయితే ఈ అవార్డు ఇవ్వలేదని తర్వాత తెలిసింది. అవార్డు ప్రకటించి వెనక్కు తీసుకునే ఇలాంటి చర్యలు సంస్థ నైతికతను దెబ్బతీస్తాయి.

② ఎల్ఆర్ఎస్/బీఆర్ఎస్ దరఖాస్తు ప్రక్రియను ఆన్‌లైన్‌లో పెట్టినప్పటికీ 2015 అక్టోబర్ నుంచి కేవలం 30 శాతం అప్లికేషన్లు మాత్రమే పూర్తయ్యాయి. హెచ్ఎమ్‌డీఏలో అవినీతికి తెరపడలేదు. సుమారు 10 మంది అధికారులు సస్పెండయ్యారు. అన్నింటికీ మించి పాత గ్రామ పంచాయితీ లేఅవుట్ల ప్రకారమే ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేపడుతున్నారు. నిర్మాణ అనుమతులు పంచాయితీ స్థాయిలోనే మంజూరు చేస్తున్నారు.

③ 2016 డిసెంబర్ నాటికే ఇప్పటివరకున్న గత 5–6 మాస్టర్‌ప్లాన్‌లను కలిపి ఏకీకృత మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి, ప్రచురించాల్సి ఉంది. దీనిపై ఎలాంటి చర్చలు జరగడం లేదు.

④ ఔటర్ రింగ్‌రోడ్డు ఇంకా పూర్తి కావాల్సి ఉంది. 50 శాతం రేడియల్ రోడ్లు నిర్మాణం కాలేదు. సర్వీస్ రోడ్ల నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. దీనికి సంబంధించిన కాంట్రాక్టర్లు పనులను నిలిపేసి కోర్టుకెక్కారు.

⑤ ఓఆర్ఆర్ అభివృద్ధి కారిడార్‌లో అభివృద్ధి కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏ శాఖ కూడా ఆర్థిక కార్యాచరణ మొదలుపెట్టలేదు.

⑥ 2015 నవంబర్‌లో 13 సాటిలైట్ టౌన్‌షిప్పులను ప్రతిపాదించారు. ఇంతవరకు ఇందులో పురోగతి లేదు.

⑦ హెచ్ఎమ్‌డీఏ పరిధిలో 3000కు పైగా చెరువులు ఉన్నాయి. అయితే ఆక్రమణల నుంచి కానీ, కాలుష్యం నుంచి కానీ ఈ చెరువులను రక్షించడంలో యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. 2010 నుంచి లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఉన్నప్పటికీ ఫలితం లేదు. చెరువులన్నీ చెత్త డంపింగ్ యార్డులుగా మారిపోతున్నాయి.

⑧ అంతర్జాతీయ నగర నిర్మాణ డిజైన్, సమీకరించాల్సిన నిధులకై కన్సెల్టెన్సీ నియామక బాధ్యతను హెచ్ఎమ్‌డీఏకు కాకుండా బయటి సంస్థకు అప్పజెప్పారు. 2016 నుంచి ఈ పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి.

⑨ జీహెచ్ఎమ్‌సీ, హెచ్ఎమ్‌డీఏ పరిధిలో అక్రమంగా వాణిజ్య, వాణిజ్యేతర బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం కొనసాగుతూనే ఉన్నాయి. ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

⑩ హెచ్ఎమ్‌డీఏ ప్రణాళిక, డిజైన్ కార్యకలాపాలు, ప్రాజెక్టుల అమలులో కుట్రపూరితంగా కోత పెట్టారు. ఇది సంస్థను తక్కువ చేయడమే.

ఏ) మూసీ ప్రక్షాళన కొరకు ప్రణాళిక

బి) నగరం నుంచి శివార్ల వరకు నిర్మించే ఆకాశ మార్గాల నిర్మాణానికి ప్రత్యేక సంస్థ

సి) రహదారుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్

డీ) టెక్నికల్, నాన్ టెక్నికల్ స్టాఫ్‌ను తగ్గించుకోవడం, కొత్తగా రిక్రూట్‌మెంట్లు చేపట్టకపోవడం

⑪ హెచ్ఎమ్‌డీఏకు జీహెచ్ఎమ్‌సీ బకాయి పడింది. జీహెచ్ఎమ్‌సీ పరిధిలో వచ్చే రెవెన్యూలో 10 శాతం, డెవలప్‌మెంట్ చార్జీలను హెచ్ఎమ్‌డీఏకు బదిలీ చేయాలి. కాని ఈ నిధులు గత 10 సంవత్సరాల నుంచి బదిలీ జరగడం లేదు. సుమారు రూ.1500 కోట్లు బకాయిలు హెచ్ఎమ్‌డీఏకు రావాల్సి ఉంది.

⑫ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం కోసం ప్రభుత్వ స్థలాలను వేలం వేయాల్సిందిగా హెచ్ఎమ్‌డీఏను ఆదేశించారు. వేలం వేయగా వచ్చిన సొమ్ము రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది. ఓ వైపు హెచ్ఎమ్‌డీఏ సొంత ఆస్తులు కోల్పోతే అయితే ఆదాయపు పన్ను శాఖ రూ.750 కోట్లు ఆదాయపు పన్ను కట్టాలని హెచ్ఎమ్‌డీఏపై ఒత్తిడి తీసుకొస్తుంది.

⑬ రెవెన్యూ కోసం రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎమ్‌డీఏ ఆస్తులను బ్యాంకులలో తనఖా పెట్టింది.

⑭ గత సంవత్సరం హెచ్ఎమ్‌డీఏ, డీటీసీపీని విలీనం చేయాలని చర్యలు మొదలుపెట్టారు.

⑮ 2008, హెచ్ఎమ్‌డీఏ చట్టంలోని యాక్టు నెం.8 ప్రకారం:


- ఏ) 2008 నుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయి హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీని నియమించలేదు.
- బీ) 2008 నుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయి హైదరాబాద్ మెట్రో ఎగ్జిక్యూటివ్ కమిటీని నియమించలేదు.
- సీ) 2008 నుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయి ఏకీకృత మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీని నియమించలేదు.
- డీ) మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ప్లాన్, ఏరియా డెవలప్‌మెంట్ ప్లాన్‌ల కార్యాచరణ సన్నాహకాలు ఇంతవరకు పట్టాలెక్కలేదు.
- ఈ) మెట్రోపాలిటన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ సన్నాహకాలు మొదలు పెట్టలేదు.
- ఎఫ్) మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ఫండ్ మరియు రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టబడులు పెట్టలేదు.
- జీ) ఇతరుల జోక్యం లేకుండా హెచ్ఎమ్‌డీఏ ప్రణాళిక, నిధులు, పరిపాలనపై సంస్థకు పూర్తి అధికారాలు ఉండాలి.
- హెచ్) చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారి హెచ్ఎమ్‌డీఏ కమిషనర్‌గా ఉండాలి. అంతకు తక్కువ స్థాయి అధికారులను నియమించకూడదు.
- ఐ) పై చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం కింది విధంగా సవరించాలి.

☞ చైర్మన్‌కు పట్టణాభివృద్ధిలో, పరిపాలనలో అనుభవం ఉన్న సీనియర్ అయి ఉండాలి. అతనికి పూర్తి పాలనాధికారాలుండి హెచ్ఎమ్‌డీఏ పనులపై దృష్టి పెట్టగలగాలి. ఎన్నో బాధ్యతలుండే రాష్ట్ర ముఖ్యమంత్రి చైర్మన్‌గా న్యాయం చేయలేరు.

☞ రాష్ట్ర మంత్రిగా వివిధ బాధ్యతలున్న మునిసిపల్ శాఖ మంత్రి వైస్ చైర్మన్‌గా న్యాయం చేయలేరు కాబట్టి హెచ్ఎమ్‌డీఏ కమిషనరే వైస్ చైర్మన్‌గా ఉండాలి.

హెచ్ఎమ్‌డీఏ చట్ట సవరణలో పై విషయాలను పరిగణనలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాను. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందేలా హెచ్ఎమ్‌డీఏలో అవసరమైన అన్ని కమిటీలను నియమించి, రావాల్సిన బకాయిలను ఇప్పించి, పాలనాధికారాలు కట్టబెట్టి, సంస్థకు పూర్తి స్వేచ్ఛనిస్తారని కోరుకుంటున్నాను.

ధన్యవాదాలు.



భవదీయ

**డా॥ కె.లక్ష్మన్**



ప్రతి హిందువూ హిందూ దేశ చరిత్ర చదివి తీరాలి. – మహాత్మాగాంధీ

భావ పరివర్తన చాలదు, హృదయ పరివర్తన కావాలి. – శ్రీ దత్తోపంత్ ఠెంగ్డే

ఏకాత్మత

# ఆగ్రహ నిగ్రహమే మనకు జీవన ప్రమాణం!

• శివరాం

తత్త్వవేత్తలు కూడా మౌలికంగా శాస్త్రజ్ఞులే. పాశ్చాత్య తత్త్వవేత్తలు ద్వంద్వ సిద్ధాంతం అంచుల దాకా వెళ్ళారు. వాదము, వివాదము, సంవాదముల సూత్రాలను పాశ్చాత్య తత్త్వవేత్త హెగెల్ వివరించారు. ఈ సిద్ధాంత పునాదులపై మార్క్స్ తన చారిత్రిక, ఆర్థిక విశ్లేషణ వెలువరించారు. అర్హత గల జీవులే మనగలవన్న సూత్రమే జీవనానికి పునాది అని, డార్విన్ నిర్ధారించారు. కాని మనం ఈ దేశంలో అన్ని జీవితాల్లో ఐక్యతను దర్శించాం. ద్వైతులు కూడా ఆత్మ లేక మనసు, ప్రకృతి పరస్పర పూరకాలే కాని రెంటి మధ్యా వైరుధ్యం లేదని విశ్వసించారు. జీవితంలోని వైవిధ్యం కేవలం ఆంతరిక ఐక్యత యొక్క వ్యక్తీకరణే. వైవిధ్యంలో పరిపూరకత పూర్ణత్వము దాగుంది. చెట్టు యొక్క వివిధ రూపాలైన వ్రేళ్ళు, కాండము, కొమ్మలు, ఆకులు, పూలు, పండ్లు తదితరాల్లో విత్తన ఏకత్వం గోచరిస్తుంది. ఇవన్నీ వేర్వేరు ఆకారాలు, రంగులు వేర్వేరు లక్షణాలు కలిగి ఉంటాయి. ఐనా వాటి మధ్యగల ఏకత్వాన్ని మనం విత్తనం ద్వారా గుర్తిస్తాం.

## వైరుధ్యము- సాంస్కృతిక సహజత్వం

వివిధతలో ఏకత్వం, విభిన్న రూపాల్లో వ్యక్తమయ్యే ఐక్యత భారతీయ ఆలోచనకు కేంద్ర బిందువు. ఈ సత్యాన్ని హృదయపూర్వకంగా ఆమోదిస్తే వివిధ శక్తుల నడుమ వైరుధ్యానికి తావుండదు. వైరుధ్యం ప్రకృతి సంస్కృతికి చిహ్నం కాదు. పైపెచ్చు అది హీనతకు నిదర్శనం. "అర్హత గల జీవులు మన గలవు" అని పాశ్చాత్యులు ఇటీవల కనుగొన్న ఆటవిక న్యాయం మన తత్త్వవేత్తలెరిగినదే. కామ క్రోధాది ఆరింటిని మానవ స్వభావంలో హీన స్వభావాలుగా గుర్తించి, వాటిని మన సంస్కృతికి, నాగరిక జీవనానికి పునాదులుగా తీసుకోలేదు. సమాజంలో దొంగలు దోపిడి గాండ్రు ఉన్నారు. వీరి నుండి మనల్ని, సమాజాన్ని రక్షించు కోవడం అవశ్యం. వారిని మానవ ప్రవర్తనకు ప్రమాణంగా, ఆదర్శంగా చేసుకోలేం. అర్హత గల జీవులు మనగలవనేది ఆటవిక న్యాయం. దీని ఆధారంగా కాక, జీవనంలో దీన్ని సాధ్యమైనంత స్వల్ప స్థాయికి పరిమితం చేయడంతోనే మానవ నాగరికత అభివృద్ధి చెందింది. మనం పురోగమించాలి అనుకుంటే ఈ నాగరికతా చరిత్రను మనం దృష్టిలో ఉంచుకోవాలి.



## పరస్పర సహకారం

వైరుధ్యము, పోటీ మాదిరిగానే ఈ ప్రపంచంలో సహకారం కూడా కావాల్సినంత లభిస్తుంది. వృక్ష, జంతు జీవితాలు పరస్పరం బ్రతికించుకుంటాయి. మనకు కావలసిన ప్రాణ వాయువును వృక్షాలు ఇస్తాయి. దాన్ని స్వీకరించిన మనం వృక్షాలకు అవసరమైన బొగ్గు పులుసు వాయువు ఇస్తాం. ఈ పరస్పర సహకారం భూమ్మీద జీవాన్ని నిలుపుతున్నది.

జీవితంలో విభిన్న రూపాల్లోని ఈ పరస్పర జీవనాధార అంశాన్ని గుర్తించి, పరస్పర పోషకంగా మానవ జీవనాన్ని మలచుకునే కృషికి దాన్ని ఆధారం చేసుకోవడమే మానవ నాగరికత ప్రాథమిక లక్షణం. ప్రకృతిని సామాజిక లక్ష్యాల సాధన కోసం మలచు కోవడం సంస్కృతి. ఇదే ప్రకృతి సామాజిక సంఘర్షణకు దారి తీసినప్పుడు అది వికృతి అవుతుంది. సంస్కృతి ప్రకృతిని త్రోసిపుచ్చదు, నిర్లక్ష్యం చేయదు. లేకపోగా విశ్వంలో జీవనం నిలవడానికి, సుసంపన్నం కావడానికి తోడ్పడే అంశాలను వృద్ధిచేసి, జీవన అవరోధ, వినాశకరాలను హరిస్తుంది. చిన్న ఉదాహరణ చూద్దాం. అమ్మ, నాన్న, సోదరి, సోదరుడు తదితర సంబంధాలు సహజమైనవి. ఇలాంటివి మనుషుల్లో, జంతువుల్లో కూడా ఉంటాయి. ఇద్దరు అన్నదమ్ములు ఒక తల్లికి బిడ్డలు ఐనట్లే రెండు లేగ దూడలకు ఒక తల్లి ఆవు ఉంటుంది. జ్ఞప్తి లేనందున జంతువుల్లో సంబంధాలు స్వల్ప కాలికం. ఈ సంబంధాల ఆధారంగా అవి నాగరికతా భవనాన్ని నిర్మించలేవు. కాని మానవులు వీటితో సమరస జీవనము, తద్వారా ఇతర సంబంధాలను నెలకొల్పి, సమాజం అంతటినీ సహకార బంధంతో ఒక్కటిగా కూర్చడానికి ఈ సహజ సంబంధాలను ఉపయోగిస్తారు. అలా అనేక విలువలు, సాంప్రదాయాలు నిర్మాణం అయ్యాయి. మంచి, చెడు ప్రమాణాలు కూడా ఆ ప్రకారంగానే ఏర్పడ్డాయి. అన్నదమ్ముల మధ్య శత్రుత్వం, ఆత్మీయత రెంటినీ మనం సమాజంలో చూస్తాం. కానీ ఆత్మీయత మంచిదని ఎంచి, ఆత్మీయ సోదర బంధాలు పెంపొందింప చూస్తాం. దాని వ్యతిరేక ధోరణిని నిరాకరిస్తాం. శత్రుత్వము, సంఘర్షణ మానవ సంబంధాల పునాది అనుకున్నా, దాని ఆధారంగా చరిత్రను విశ్లేషించినా ప్రపంచ శాంతికై కనే కల వ్యర్థం.

తల్లి తన పిల్లలను పెంచుతుంది. తల్లి ప్రేమ అత్యున్నతమైనది అంటాం. కేవలం దీని ఆధారంగానే మానవాళి జీవితాలను నియంత్రించే నియమాలను కనిపెట్టగలం. స్వార్థంతో తన సంతానం పట్ల క్రూరత్వం చూపే తల్లి ఉదాహరణలు కొన్ని ఉంటాయి. ఆకలికి తాళలేక తన సంతానాన్ని చంపి తినే జంతు జాతులున్నాయి. మరోవైపు కోతుల్లో మరణించిన తన బిడ్డను మోసుకుంటూ తల్లి కోతి తిరుగుతుంది. జీవజాలంలో రెండు ధోరణులను చూడొచ్చు. ప్రకృతిలోని ఈ రెంటిలో నాగరిక జీవనానికి పునాదిగా చేసుకోతగినది ఏది? జీవితాన్ని నిలపడంలో సాయపడే దాన్నే ఎంచుకోక తప్పదంటాం. తద్విరుద్ధమైనది నాగరిక జీవనానికి దారి తీయదు కదా!

మానవ స్వభావంలో ఒక ప్రక్క క్రోధము, పేరాశ మరోప్రక్క ప్రేమ, త్యాగము రెండూ ఉన్నాయి. ఇవన్నీ మన ప్రకృతిలో ఉన్నాయి. కోపము వగైరాలు మనిషికి, పశువులకూ సహజమే. అలాగని, క్రోధాన్ని ప్రమాణంగా ఎంచుకుని తదనుగుణంగా మన కృషిని సాగిస్తే జీవితాల్లో సమరసతే ఉండదు. కనుక తన కోపమే తన శత్రువు అనే సుభాషితాన్ని ఉటంకించి క్రోధానికి వశుడవు కావద్దు అని హెచ్చరిస్తాం. కోపం వచ్చినా నిగ్రహించు కుంటాం. ఆగ్రహం కాక దాని నిగ్రహమే మన జీవనంలో ప్రమాణం! ■


జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. - స్వామి వివేకానంద

సంస్మరణ

# నిజాం మెడలు వొంచిన ఉక్కుమనిషికి నివాళులు

**అక్టోబర్ 31న ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పాఠకుల కోసం ప్రత్యేక కథనం**

"మా హైదరాబాద్ దేశాన్ని స్వతంత్రంగా ఎందుకు ఉండనివ్వరు?" నిప్పులు కక్కుతూ రజాకర్ల నేత ఖాశీం రజ్వీ సర్దార్ పటేల్‌ను ప్రశ్నించాడు.

"నేను ఇవ్వాల్సిందంతా ఇచ్చాను. మిగతా సంస్థానాల కన్నా ఎక్కువగా హైదరాబాద్‌కి అవకాశం ఇచ్చాను." పటేల్ సమాధానం.

"కానీ మీరు హైదరాబాద్ సమస్యలను అర్థం చేసుకుని తీరాలి." రజ్వీ రెట్టించాడు.

"మీరు పాకిస్థాన్‌తో ఏదో రకంగా కుమ్మక్కయితే తప్ప మీకొచ్చిన సమస్యేమీ లేదు." అన్నాడు సర్దార్ పటేల్.

"మా కష్టాలను పట్టించుకోకపోతే మేము పోరాటానికి సిద్ధం." రజ్వీ గొంతు పెరిగింది. భయపెడుతున్నట్టు, బెదిరిస్తున్నట్టు రెచ్చిపోతూ "హైదరాబాద్ స్వాతంత్ర్యం కోసం చివరికి రక్తం బొట్టు వరకూ పోరాడతాం." అన్నాడు.

పటేల్ గంభీరంగా ఖాశీం రజ్వీ వైపు చూశాడు. "నువ్వు ఆత్మహత్య చేసుకోదలచుకుంటే నేనెలా ఆపగలను?" అన్నాడు.

నిప్పులు కక్కుతున్న రజ్వీ నోరు మూతపడింది.

రజ్వీ, పటేల్‌ల మధ్య జరిగిన సంభాషణను ఇండియన్ ముస్లిమ్స్ అన్న తన రచనలో రఫీక్ జకారియా ఇలా రాశారు.

ఎదుటివాడు అరుస్తున్నాడు కాబట్టి తాను కూడా గొంతు పెంచలేదు. కానీ నెమ్మదిగా మాట్లాడినా గాంభీర్యం తగ్గలేదు. అదీ సర్దార్ పటేల్ అంటే.


సర్దార్‌ను కలవడానికి కొద్ది రోజుల ముందు ఖాశీం రజ్వీ "హైదరాబాద్‌కు భారత సైన్యం వస్తే వారికి కోటిన్నర మంది హిందువుల ఎముకలు, బూడిద మాత్రమే దొరుకుతుంది," అని బెదిరించారు.

సర్దార్‌ను కలిసిన కొన్ని రోజులకే భారత సైన్యం నిరంకుశ నైజాం రాజ్యంలోకి ప్రవేశించింది. ఇన్ని బీరాలు పలికిన రజాకార్లు తుస్సుమన్నారు.

అదీ సర్దార్ పటేల్ అంటే. రజ్వీ వాగాడంబరం, రజాకార్ల ప్రగల్భాలు, నిజాం నక్క జిత్తులను దృఢ వైఖరితో అణచివేశాడు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు మోసిన వకీలు. విదేశాల్లో





**పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న బిజెపి ఆధ్వర్యంలో ప్రతి మండలంలో 'ఐక్యతా పరుగు'**

చదువుకున్న వ్యక్తి. కానీ ఆయన స్వాతంత్ర్య సమరంలోకి దూకిన తరువాత రైతు నేత అయ్యారు. బార్డోలీ సత్యాగ్రహంతో బ్రిటిష్ పాలకుల వెన్నులో చలి పుట్టించారు.

దేశ విభజన సమయంలో పెద్ద ఎత్తున చెలరేగిన హింసాకాండను అదుపు చేయడం, బ్రిటిషర్లు వదలి వెళ్లిన తరువాత దేశంలోని పరిస్థితులను చక్కదిద్దడం, దేశ ప్రజలలో ధైర్యం, దిటవు నింపడం, వీటన్నిటినీ మించి 560కి పైగా రాజసంస్థానాలను దేశంలో విలీనం చేయడం అతి పెద్ద సవాళ్లు. ఈ సవాళ్లను సర్దార్ ఉక్కుమనిషిలా స్వీకరించారు. ఆయన రాజసంస్థానాలను విలీనం చేయించిన విధానం ప్రపంచ చరిత్రలోనే అద్భుతం. బిస్మార్క్ కూడా చిన్న చిన్న రాజ్యాలను కలిపి పెద్ద జర్మనీని తయారు చేశారు. కానీ రక్తపాతం, యుద్ధంతో చేశాడు. కానీ పటేల్ జునాగఢ్ వంటి అత్యంత క్లిష్టమైన రాజ్యాన్ని కూడా సులువుగా విలీనం చేయించారు. హైదరాబాద్‌లో రక్తపాతమే లేకుండా ప్రజలకు నిజాం నిరంకుశ పాలననుంచి విముక్తినిచ్చారు. ఈ రోజు దేశం చిత్రపటం ఈ రూపంలో ఉందంటే అది ఆ ఉక్కుమనిషి చలవే. పోలీసు వ్యవస్థ ప్రక్షాళన, పోలీసులకు శిక్షణ అవసరం, అంతర్గత భద్రత విషయంలో పోలీసులకు అవసరమైన మార్గదర్శనం ఆయన చేశారు. అదే విధంగా పౌర పరిపాలనకు ఐఏఎస్ వ్యవస్థను బ్రిటిష్ బానిసత్వం నుంచి స్వదేశ భావన వైపు తేవడంలోనూ ఆయనది కీలక పాత్ర. కశ్మీర్ విషయంలోనూ ఆయన పదే పదే నెహ్రూను హెచ్చరించారు. బ్రిటిషర్లు కశ్మీర్‌ను రావణ కాష్టంగా రగిలించాలని ప్రయత్నిస్తున్నారని ఆయన గుర్తించి, నెహ్రూకు పదేపదే చెప్పారు. ఆయన నెహ్రూకు ఈ విషయంలో రాసిన లేఖలు ఆయన దృక్పథానికి అద్దం పడుతున్నాయి.

ఈ ఉక్కు మనిషి దృఢ వైఖరి, దేశభక్తి, సమర్పణ భావం, నిక్కచ్చి స్వభావం, నిజాయితీలను నేటి తరానికి అందించడం అవసరం.

**-జనసందేశ్ ప్రతినిధి**

వర్తమానం

# భారత్‌లో తగ్గిన శిశు మరణాలు

మోదీ ప్రభుత్వ కృషితో దేశంలో శిశు మరణాలు గణనీయంగా తగ్గాయి. ఇటీవల విడుదల చేసిన సాంపుల్ రిజిస్ట్రేషన్ బుల్లెటిన్ (ఎస్ఆర్ఎస్) ప్రకారం భారత్‌లో శిశు మరణాల రేటు మూడు పాయింట్లు తగ్గింది. 2015లో పుట్టిన ప్రతి వెయ్యి మంది శిశువుల్లో 37 మంది మరణిస్తే 2016లో పుట్టిన ప్రతి 1000 మంది శిశువులకు 34 మంది మరణించారు. గత సవత్సరం ఈ రేటు రెండు పాయింట్లు తగ్గింది. 2015లో 9.3 లక్షల మంది శిశువులు మరణిస్తే 2016లో అవి 8.4 లక్షలకు తగ్గాయి. దేశంలో పుట్టే శిశువుల్లో బాలురు, బాలికల మధ్య అంతరం కూడా తగ్గుతోంది.

బాలుర, బాలికల మరణాల మధ్య తేడా 10 శాతం లోపే ఉంది. ఇది బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమ ప్రభావం సానుకూలంగా ఉందని తెలుస్తోంది. ఈ విషయంలో అంత సానుకూలంగా లేని రాష్ట్రాల మీద ప్రత్యేక శ్రద్ధ చూపినందువల్ల సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. బిహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరాంచల్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు వెనుకబడి ఉన్నందువల్ల వాటిని ఆర్థిక సాధికారిక కార్యాకచరణ రాష్ట్రాలు (ఇఎజి) అంటారు. ఒక్క ఉత్తరాఖండ్ మినహాయిస్తే ఈ రాష్ట్రాలన్నింటిలో శిశు మరణాలు 2015 కన్నా తగ్గాయి.



ఈ మరణాలు బిహార్‌లో నాలుగు పాయింట్లు, అస్సాం, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలలో మూడు పాయింట్లు, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాలలో రెండు పాయింట్లు తగ్గాయి. దేశవ్యాప్తంగా నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి మోదీ ప్రభుత్వ నిరంతర కృషి వల్ల ఈ సానుకూల ఫలితాలు వచ్చాయి.

**-జనసందేశ్ ప్రతినిధి**

# రైతులకోసం ప్రపంచంలోకెల్లా అతి పెద్ద శిక్షణ

రైతుల కోసం బిజెపి ప్రపంచంలోనే అతి పెద్ద శిక్షణ కార్యక్రమం చేపడుతోంది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర రావు అధ్యక్షతన జరిగిన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమం రెండో దశలో భాగంగా కిసాన్ మోర్చా సమన్వయ సంఘం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధా మోహన్ సింగ్ మాట్లాడుతూ "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు మరింత మంది రైతులకు అందేలా చూడడం మన ధ్యేయం. కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టినా వాటి ఫలితం రైతులకు అందడం లేదు. ఈ పథకాల ప్రయోజనం వ్యవసాయం చేసే కుటుంబాలకు అందేలా చూడడం క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్యకర్తల విధి" అని రాధామోహన్ సింగ్ అన్నారు.



ఈ శిక్షణ కార్యక్రమం నాలుగు దశల్లో అంటే జాతీయ, రాష్ట్ర, జిల్లా, శాసనసభ నియోజక వర్గాల స్థాయిల్లో ఉంటుందని మురళీధర రావు చెప్పారు. జాతీయ శిక్షణ కార్యక్రమం మూడున్నర రోజులు, రాష్ట్ర, జిల్లా స్థాయిలో రెండు రోజులు, శాసనసభ నియోజక వర్గ పరిధిలో ఒకటిన్నర రోజు ఉంటుంది. "కింది స్థాయి నుంచి పై స్థాయికి శిక్షణ ఇవ్వాలని సంకల్పించాం. అందువల్లే క్షేత్ర స్థాయిలో పని చేసే వారిని సంప్రదించి శిక్షణ కార్యక్రమం రూపొందించాం. ఈ శిక్షణ, ఉపయోగకరంగా, ఆచరణాత్మకంగా ఉండా లనుకుంటున్నాం. అంతిమంగా ఈ శిక్షణ మండల స్థాయిలో కూడా ఇవ్వవచ్చు" అని మురళీధర రావు తెలిపారు. దేశవ్యాప్తంగా రైతులకు ఇంత భారీ స్థాయిలో శిక్షణ ఇవ్వడం దేశంలోనే కాక ప్రపంచంలోనే ఇదే మొదటి సారని, అన్ని స్థాయిల్లో శిక్షణ ఇవ్వడానికి తగిన ప్రణాళిక తయారవుతోందని, ఇది నవంబర్ నెలఖారు నాటికి పూర్తవుతుందని బిజెపి కేంద్ర శిక్షణ బృంద సభ్యుడు హేమంత్ గో స్వామి చెప్పారు. ఇకపై ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు శైలేంద్ర సెంగర్ అన్నారు. దీని కోసం శిక్షణ ఇచ్చే వారిని తయారు చేస్తున్నారు. భౌగోళిక ప్రాంతాన్ని బట్టి, నేల స్వభావాన్ని బట్టి శిక్షణ ఉంటుంది.

**-జనసందేశ్ ప్రతినిధి**




పరోపకారమే పుణ్యం, పర పీడనమే పాపం. – శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వామి




# అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి

ఢిల్లీలో అక్టోబర్ 11న జరిగిన నానాజీ దేశ్‌ముఖ్ శత జయంతి వేడుకలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "సాంకేతిక విజ్ఞానం, గ్రామీణ జీవితం" అనే అంశంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను సందర్శించారు. ఈ ప్రదర్శన గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలతో పాటు మంచి విధానాలకు, సేవలకు అద్దం పడుతోంది. ఈ సందర్భంగా లబ్ధిదారులతో, కొంత మంది నూతన ఆవిష్కర్తలతో ప్రధాన మంత్రి ముచ్చటించారు. నానాజీ దేశ్‌ముఖ్, లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌లకు ప్రధాన మంత్రి ఈ సందర్భంగా పుష్పాంజలిని సమర్పించారు. నానాజీ దేశ్‌ముఖ్ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేశారు.



ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాలలో వేరు వేరు మంత్రిత్వ శాఖల పథకాలు, కార్యక్రమాలు అమలవుతున్న తీరును పర్యవేక్షించడం కోసం రూపొందించిన ఒక స్మార్ట్ గవర్నెన్స్ పోర్టల్ 'దిశ'ను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఈ పోర్టల్‌లో 20 మంత్రిత్వ శాఖలకు చెందిన 41 కార్యక్రమాలు, పథకాలకు చెందిన డేటా సెట్లను ఇప్పటివరకు పొందుపరచారు. భారతదేశంలో గ్రామీణ పౌరులకు సేవలు అందించడానికి, వారిని సాధికారీకరించడానికి ఉద్దేశించిన ఒక పౌర ప్రధానమైన మొబైల్ యాప్ 'గ్రామ్ సంవాద్'ను కూడా ప్రారంభించారు. ఇది వివిధ గ్రామీణాభివృద్ధి పథకాలకు సంబంధించిన సమాచారాన్ని ఏక గవాక్ష పద్ధతిలో పౌరులకు అందిస్తుంది. ప్రస్తుతానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన ఏడు కార్యక్రమాలు ఈ యాప్‌లో ఉన్నాయి. ఐఏఆర్ఐలో ఒక ప్లాంట్ ఫినోమిక్స్ కేంద్రాన్ని, 11 గ్రామీణ స్వతంత్రోపాధి శిక్షణ సంస్థలను (ఆర్ఎస్ఈటీఐ) భవనాలను డిజిటల్ మాధ్యమం ద్వారా ప్రధాన మంత్రి ప్రారంభించారు.

స్వయం సహాయక బృందాలు, పంచాయతీలు, జల సంరక్షణలో నూతన ఆవిష్కర్తలతో పాటు 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన' లబ్ధిదారులు.. ఈ వర్గాలకు చెందిన 10,000 మందికి పైగా సభికులను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగించారు. దేశ ప్రజల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన ఇద్దరు మహానేతలు నానాజీ దేశ్‌ముఖ్, లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌ల జయంతిని జరుపుకొంటున్నామని ఆయన అన్నారు. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌కు యువతలో మంచి ఆదరణ ఉన్నదని, మహాత్మ గాంధీ ఇచ్చిన పిలుపు నుండి స్ఫూర్తి పొంది జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ లోహియాల వంటి వారు 'క్విట్ ఇండియా' ఉద్యమ కాలంలో చురుకుగా పని చేశారని గుర్తుచేశారు. లోక్‌నాయక్ ఎన్నడూ అధికారంతో ముడిపడిన రాజకీయాల పట్ల ఆసక్తిని వ్యక్తం చేయలేదని, అంతేకాకుండా అవినీతితో రాజీలేని పోరాటం చేశారని ప్రధాన మంత్రి చెప్పారు. నానాజీ దేశ్‌ముఖ్ సైతం గ్రామీణాభివృద్ధి కోసం తనను తాను అంకితం చేసుకోవడానికే మొగ్గు చూపారని, మన పల్లెలు స్వయం సమృద్ధం కావాలని, అవి పేదరికం నుండి విముక్తం పొందాలని తపించారని ప్రధాన మంత్రి అన్నారు.

అభివృద్ధి కోసం ఉత్తమమైన ఆలోచనలు చేస్తేనే సరిపోదని, కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ఫలాలు లక్షిత లబ్ధిదారులకు అందితీరాలని ప్రధాన మంత్రి చెప్పారు. నగరాలతో ముడిపడి ఉన్న సౌకర్యాలు మన పల్లె సీమలకూ లభ్యం కావాలి అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రజల భాగస్వామ్యమే ప్రజాస్వామ్యం వాస్తవ సారం అని.. నగరాలు, పల్లెల అభివృద్ధి యాత్రలో ప్రజలను కలుపుకొని పోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వాలతో క్రమం తప్పక సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉన్నదని కూడా ఆయన తెలిపారు.

పారిశుధ్య సదుపాయాల లోటు పల్లెల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపిస్తోందని, ఈ కారణంగానే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం పనిచేస్తోందని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



వర్తమానం

# నోట్లరద్దు, జీఎస్టీపై కువిమర్శలు

• వీరేంద్ర కపూర్

దేశ ఆర్థిక వ్యవస్థ గడిచిన కొంతకాలంగా గాడి తప్పుతోందన్న విమర్శ అడపాదడపా వినిపిస్తోంది. మాజీ ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఇటీవల ఓ పత్రికకు రాసిన వ్యాసంలో ప్రధాని మోదీ సారథ్యంలో ఆర్థిక రథం ప్రస్థానిస్తున్న తీరుపై పదునైన విమర్శలు గుప్పించడంతో చర్చ ఊపందుకొంది. యశ్వంత్ సిన్హా మోదీ ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుపడటం వెనకగల నిగూఢమైన కారణాలను కొట్టిపారేయలేం. అయితే అన్నింటికన్నా ఆయన ప్రస్తావించిన అంశాల్లో నిజానిజాలను చర్చించడమే ఇప్పుడు కీలకం!

దేశ ఆర్థిక వ్యవస్థపై నిర్మాణాత్మకంగా జరపాల్సిన చర్చను కాస్తా యశ్వంత్ సిన్హా తన వ్యక్తిగత అసూయాద్వేషాలతో, అసహనంతో పక్కదోవ పట్టించారు. నిజానికి పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ వంటివి దేశంలోని సామాన్యులకు కొంత ఇబ్బంది కలిగించిన మాట వాస్తవమే. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) సామాన్యులకు అంతుపట్టని సంక్లిష్ట పదార్థంగా మారిందనడంలో కొంత వాస్తవం లేకపోలేదు. వంటవాళ్లు పెరిగితే పదార్థం రుచి కోల్పోతుంది. జీఎస్టీ కూడా అలాగే తయారైంది. దేశంలోని 29 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలు సలహాలు, సూచనలు, అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందరినీ సంతృప్తిపరుస్తూ తయారైన పన్నుల వ్యవస్థ ఇది. కాబట్టి ఇందులో కొంత సంక్లిష్టత కనిపించే మాట వాస్తవమే. సంక్లిష్టంగా ఉంటే దాన్ని మార్చుకోవచ్చు. కాలక్రమంలో ఆ పన్నును సరళీకరించుకోవచ్చు. అంతేగానీ మొత్తంగా సంస్కరణే వద్దు అనడం మాత్రం మూర్ఖత్వం. యశ్వంత్ సిన్హా తీరు అలాగే ఉంది! జీఎస్టీలో కొన్ని సమస్యలు ఉన్న మాట నిజమే. దేశంలోని లక్షల సంఖ్యలో ఉన్న వ్యాపారులకు ప్రతి నెలా పన్ను రిటర్నులు దాఖలు చేయడం వారికి ఇబ్బంది కలిగించేదిగానే ఉంది. దేశవ్యాప్తంగా కొన్ని వ్యాపార సంస్థలు మరీ ముఖ్యంగా జౌళి, వస్త్ర ఎగుమతి రంగం, డెయిరీ ఉత్పత్తి రంగాలకు సంబంధించిన వ్యాపారులు జీఎస్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సమస్యలను పరిష్కరించి జీఎస్టీని సామాన్యులకు చేరువ చేసేందుకు ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు ప్రారంభించింది. తాజాగా అనేక వస్తువులపై పన్నును పునఃసమీక్షించి సామాన్యులకు ఊరటను కలిగించేందుకు మోదీ ప్రభుత్వం చేసిన ప్రయత్నం హర్షణీయం. దేశ ఖజానాకు తాత్కాలికంగా నష్టం కలిగించినప్పటికీ- సామాన్యుల, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేసి జీఎస్టీలో నిర్మాణాత్మక మార్పులు చేపట్టేందుకు మోదీ ప్రభుత్వం ముందుకొస్తోంది.

దేశవ్యాప్తంగా పన్ను కట్టకుండా అక్రమాలకు పాల్పడుతున్న 'సూట్‌కేస్ కంపెనీల'పై ఉక్కుపాదం మోపుతూ మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రశంసించదగినదే. పన్ను ఎగవేతదారులు, అక్రమార్కులపట్ల కఠినంగా ఉండకపోతే, వారంతా కలిసికట్టుగా ప్రభుత్వాన్ని మింగేయడం ఖాయం! అనుమానాస్పద లావాదేవీలు నిర్వహిస్తున్న సుమారు లక్ష 'షెల్' కంపెనీల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. అయితే ఈ కంపెనీలన్నీ అక్రమాలు చేస్తున్నాయని చెప్పలేం. వీటిలో కొన్ని కంపెనీలు న్యాయబద్ధంగా లావాదేవీలు నిర్వహిస్తున్నవి కూడా ఉండవచ్చు. ఈ లక్ష కంపెనీలకు చెందిన డైరెక్టర్లందరూ అక్రమార్కులూ కాకపోవచ్చు. వాటిలో న్యాయబద్ధంగా, నిజాయతీగా పనిచేస్తున్న కంపెనీలకు ప్రభుత్వ చర్య ఖేదం కలిగిస్తుంది. అవి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారతాయి. ఆ రకంగా ఏదో స్థాయిలో మోదీకి శత్రువర్గం విస్తరిస్తోందనే చెప్పవచ్చు. పాలనలో పారదర్శకతకు, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తూ కఠిన చర్యలకు ఉపక్రమించే క్రమంలో నిజాయతీపరులు, అమాయకులకు దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు 5.7 శాతానికి పడిపోవడంపై కొందరు నానాయాగీ చేస్తున్నారు. ఇదంతా పెద్దనోట్ల రద్దు, జీఎస్టీల చలవేననీ వారు వాదిస్తున్నారు. ఆ వాదన పూర్తిగా నిజం కాదు. ప్రపంచవ్యాప్తంగా మాంద్య పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికన్ ఫెడరల్ బ్యాంకు ప్రమాదకర సంకేతాలు పంపిస్తోంది. అంతర్జాతీయ ముడిచమురు ధరలు క్రమంగా ఎగబాకుతున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ నుంచి విదేశీ పెట్టుబడులు తరలిపోతున్నాయి. జాతీయ వాతావరణ విభాగం అంచనాలు తప్పుతున్నాయి. రుతుపవనాలు తొలుత అంచనా వేసిన స్థాయిలో లేవు. వర్షపాతంలో ఎగుడుదిగుడులు నమోదవుతున్నాయి. పంజాబ్‌లో పత్తి రైతులకు కనీస గిట్టుబాటు ధర దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. సాధారణ ధరలు స్థిరంగానే ఉన్నప్పటికీ ఆహార ద్రవ్యోల్బణం ఊర్ధ్వముఖంలో ప్రస్థానిస్తోంది. సంఘటిత రంగంలో ఉద్యోగావకాశాలు ఆశించిన స్థాయిలో లేవు. దీనివల్ల ఆర్థిక ప్రతికూల ప్రభావం పడుతోంది. ఐక్య ప్రగతిశీల కూటమి(యూపీఏ) పదేళ్ల హయాంలో కోరలు సాచి విస్తరించిన ఆశ్రిత పెట్టుబడిదారీ వర్గం ఆర్థిక వ్యవస్థను దోచుకునే క్రమంలో తనవంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. యూపీఏ జమానాలో ఆర్థిక మంత్రిగా పనిచేసి వ్యవస్థలు ఛిద్రం కావడానికి కారణమైన పి.చిదంబరం వంటి వారికి మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదు. 2014 మే నెలకు ముందు ఈ దేశంలో ఆయన సృష్టించిన ఆర్థిక అవ్యవస్థ అంతా ఇంతా కాదు. ఆ అవ్యవస్థను సరిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం ఇప్పుడు నానాతంటాలూ పడాల్సి వస్తోంది.

మరోవంక దేశ బ్యాంకింగ్ రంగం 2008 నుంచీ సంక్షోభ పథంలోనే ప్రస్థానిస్తోంది. నిరర్థక ఆస్తులు కొండలా పేరుకుపోవడం బ్యాంకులకు ఊపిరి ఆడనివ్వడం లేదు. యూపీఏ హయాంలో దేశంలోని పెద్ద తలకాయలన్నీ ఇష్టానుసారం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నాయి. అప్పులు తిరిగి చెల్లించకుండా కొన్ని సంవత్సరాలుగా పేరు గొప్ప పెద్దలంతా నాటకాలు ఆడుతున్నారు. యూపీఏ నిర్వాకాల కారణంగా దేశ బ్యాంకింగ్ రంగం దాదాపుగా కుదేలైంది. బ్యాంకుల నుంచి భారీగా అప్పులు తీసుకున్నవారి నుంచి చెవులు మెలిపెట్టి మరీ రుణాలు కట్టించేందుకు మోదీ ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తోంది. రుణాల

వర్తమానం

# 27 వస్తువులపై జీఎస్టీ తగ్గింపు

చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు పెద్ద ఊరట కలిగించేలా వస్తు సేవల పన్ను (జీఎస్టీ) మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకొంది. అక్టోబర్ 6న జరిగిన జీఎస్టీ మండలి 22వ సమావేశం 27 వస్తువులపై పన్ను తగ్గించింది. పన్నుల చెల్లింపు, రిటర్నుల దాఖలులో చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు వెసులుబాట్లు కల్పించింది. ఎగుమతుదారుల విషయంలో నిబంధనలు సడలించింది.

పన్ను చెల్లించే వారిలో వార్షిక టర్నోవర్ రూ. 1.5 కోట్లు దాటితే నాలుగు నెలలకు ఒకసారి రిటర్నులు సమర్పించేలా నిర్ణయం తీసుకొంది. రిటర్నులు సమర్పించడం, పన్ను వాపసు పొందడం వంటి బెడద లేకుండా ఒకే సారి పన్ను చెల్లించే సంవిధాన పథకం (కాంపోజిషన్ స్కీం) పరిధిని పెంచింది. ఈ విధానం కింద 1-5 శాతం పన్ను చెల్లిస్తే సరిపోతుంది. రూ. 75 లక్షల టర్నోవర్ ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుండగా, దీన్ని రూ. కోటికి పెంచింది.

ప్రపంచవ్యాప్తంగా మాంద్యం నెలకొన్న నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న ఎగుమతి దారులకు రాయితీలు ప్రకటించింది. వారికి త్వరితగతిన పన్ను వాపసు చేయాలని నిర్ణయించింది. కేవలం ఎగుమతి కోసమే వస్తువులు సేకరించే వ్యాపారులకు ఇది వర్తిస్తుంది. మిగిలిన కాలానికి తయారీదార్ల నుంచి కొనుగోలు చేసిన వస్తువులకు నామమాత్రంగా 0.1 శాతం మేర పన్ను చెల్లిస్తే సరిపోతుంది. ఇందుకోసం వారిని 'మినహాయింపు వర్గం'గా గుర్తించింది. ఇది వచ్చే ఏడాది మార్చి 31 వరకు అమల్లో ఉంటుంది.

నగల కొనుగోలుకు ఇక పాన్ అవసరం లేదు. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు రూ. 50 వేలకు మించి నగలు కొనుగోలు చేస్తే పాన్ కార్డు చూపించడం తప్పనిసరి. అంతేకాకుండా ఆ సమాచారాన్ని ఆర్థిక నిఘా సంస్థకు తెలియజేయాల్సి ఉంది. దీనిని రద్దు చేస్తూ జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకొంది. నగల వ్యాపారులను అక్రమ నగదు చలామణి చట్టం (పీఎంఎల్ఏ) పరిధి నుంచి మినహాయిస్తూ మరో కీలక నిర్ణయం వెలువరించింది.

–జనసందేశ్ ప్రతినిధి

## పన్ను భారం తగ్గిన వస్తువులు, సేవల జాబితా

### 12 నుంచి 5 శాతానికి తగ్గినవి

బ్రాండెడ్ కాని నమ్కీన్, బ్రాండెడ్ కాని ఆయుర్వేద మందులు, ఎండు మామిడి బద్దలు, ఖాక్రా (తినుబండారాలు), ఐసీడీఎస్ పథకం కింద పాఠశాలల్లోని పిల్లలకు ఇచ్చే ఆహార పొట్లాలు, ఖాకర్నాడ్ సాదా చపాతీ/రోటీ, జరీ, గిల్టు నగలు, ఆహార పదార్థాల తయారీకి సంబంధించిన జాబ్ వర్కు పనులు, ప్రింటింగ్ వస్తువులు, కార్మికులను అధిక సంఖ్యలో ఉపయోగించే ప్రభుత్వ గుత్తేదారుల సేవలు (ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల ఖర్చులు అదుపు చేయడానికి ఈ నిర్ణయం తీసుకొంది.), మూడు పీసులు ఉన్న సల్వార్ సూట్, అసలు జరీ

### 28 నుంచి 5 శాతానికి తగ్గినవి

ఈ-వ్యర్థాలు, హార్డ్ రబ్బర్ వేస్ట్

### 18 నుంచి 5 శాతానికి తగ్గినవి

ప్లాస్టిక్ వేస్ట్, రబ్బర్‌వేస్ట్, పేపర్‌వేస్ట్, ప్రభుత్వ పథకాల కింద పేదల కోసం తయారు చేసే ఆహార పదార్థాలు

### 18 నుంచి 12శాతానికి తగ్గినవి

చేతితో తయారు చేసే నూలు (వస్త్ర పరిశ్రమ వినియోగం కోసం), కుట్టుమిషన్ల దారం, సింథటిక్ ఫిలమెంట్ దారం (నైలాన్, పాలిస్టర్ వగైరా), కృత్రిమ ఫిలమెంట్ దారం (విస్కోస్ రేయాన్, కుప్రమోనియం వగైరా),

### 28 నుంచి 18 శాతానికి తగ్గినవి

స్టేషనరీ వస్తువులు (పేపరు క్లిప్పులు, ట్యాగులు తదితరాలు), ఇంటి గచ్చులుగా ఉపయోగించే రాళ్లు (గ్రానైట్, పాలరాయి కాకుండా), డీజిల్ ఇంజిన్ల విడిభాగాలు, పంపుల విడిభాగాలు, పోస్టర్ కలర్లు, మోడలింగ్ పేస్ట్

---

చెల్లింపులో ఏమాత్రం జాప్యం చేసినా జైలుకు వెళ్ళాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది. పారిశ్రామికవేత్తలు, బడా పెట్టుబడిదారులను వెంటాడి మరీ వారినుంచి తీసుకున్న అప్పు కక్కిస్తున్న ఈ తీరు మునుపెన్నడూ ఎరుగనిది. స్వాతంత్ర్య భారత చరిత్రలో మరే ప్రభుత్వమూ 'పెద్దచేప'లను ఈ స్థాయిలో ముప్పుతిప్పలు పెట్టలేదు. బడా పారిశ్రామికవేత్తలు చివరికి తమ ఆస్తులను తెగనమ్మి మరీ రుణ విముక్తులవుతున్నారు. ఈ పరిణామాలు మునుపెన్నడూ చూడనివి. తప్పు ఉందంటే ఉందనాలి. విమర్శల కోసం విమర్శలు చేయడం సరికాదు. దేశంలోని వ్యాపార వాణిజ్య వర్గాల్లో నిజాయితీని పాదుకొల్పేందుకు మోదీ ప్రభుత్వం ప్రశంసనీయ చర్యలు తీసుకొంది. ప్రజలు పన్నులు చెల్లిస్తుంటే ఆ డబ్బుతో రుణాలు తీసుకొని జల్సాలు చేసిన పెద్దచేపలు ఇప్పుడు వణికిపోతున్నాయి. అవన్నీ క్రమంగా దారికొస్తున్నాయి. జీఎస్టీ అమలులో కొన్ని సమస్యలు ఉన్నమాట నిజమే. ఆ విషయాన్ని ప్రభుత్వమూ గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపడుతోంది. పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించీ విమర్శలు వినిపిస్తున్నాయి. దానిపైనా మోదీ ప్రభుత్వం సానుకూలంగానే స్పందిస్తోంది. దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఒకరకంగా సలహాదారుగా వ్యవహరిస్తున్న యశ్వంత్ సిన్హా మాటలకు ఒక స్థాయికి మించి విలువ ఇవ్వాల్సిన పని లేదు.

యశ్వంత్ సిన్హా అభిప్రాయాలకు క్షణం ఆలస్యం చేయకుండా కాంగ్రెస్ నాయకుడు పి. చిదంబరం మద్దతు పలికారు. నెహ్రూ వారసుల పార్టీలో ఆలోచనలు బొత్తిగా హరించుకు పోయాయనేందుకు ఇదే నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ భావదారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతోంది. యశ్వంత్ సిన్హా ఏదో చెబితే దాన్ని పట్టుకుని నానాగొడవా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవడం ఆ పార్టీ బలహీనతకే దర్పణం పడుతోంది. ■

విశ్లేషణ



# విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న 'మన్ కీ బాత్'

● నీరజ్ కుమార్

ప్రబల భావ వ్యక్తీకరణ శక్తే ఏ నాయకుడికైనా ఆయువుపట్టు అన్నారు ప్రఖ్యాత రచయిత జేమ్స్ హ్యూమ్స్. బహుశా దాన్ని స్ఫూర్తిగా తీసుకొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతి నిర్మాణంలో పాలుపంచు కునేలా ప్రజల దైనందిన వ్యవహారాలను ప్రభావితం చేసేందుకు 'మన్ కీ బాత్' (మనసులో మాట) కార్యక్రమం ద్వారా తన వాక్పటిమను ఉపయోగించుకొంటున్నారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే 2014 అక్టోబరు 3న విజయదశమి రోజున మొట్టమొదటిసారిగా ఆకాశవాణి (ఆలిండియా రేడియో) ద్వారా జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. దరిమిలా ప్రతి నెలా ఆయన ఈ కార్యక్రమం ద్వారా జనంతో మమేకమవు తున్నారు. ఈ ప్రస్థానంలో భాగంగా ఇటీవల 36వ అంకం ప్రసారమైంది. 'మన్ కీ బాత్' మూడేళ్లు పూర్తిచేసుకుంది. ప్రధానమంత్రి స్వయంగా ప్రయోక్తగా నిర్వహిస్తున్న రేడియో కార్యక్రమం- 'మన్ కీ బాత్'! ఆలిండియా రేడియో, డీడీ నేషనల్, డీడీ న్యూస్ ద్వారా ప్రధాని ప్రజలతో తన మనసులో మాట పంచుకొంటున్నారు. ప్రధానమంత్రి తొలుత హిందీలో మాట్లాడతా రు. అదేరోజు ఆయన ప్రసంగం పూర్తికాగానే వివిధ ప్రాంతాల్లో 18 భాషలు, 33 మాండలికాల్లో అది ప్రసారమవుతోంది. ఆంగ్లం, సంస్కృతంలో సైతం దాన్ని ప్రసారం చేస్తున్నారు.

### ప్రజలతో ప్రధాని

ప్రజలతో ప్రధానమంత్రి వ్యక్తిగతంగా మాట్లాడేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రధాని తన రేడియో ప్రసంగంలో జాతీయ, సామాజిక ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలను ప్రస్తావిస్తున్నారు. పరిపాలనలో ప్రజలకూ భాగస్వామ్యం కల్పించే క్రమంలో, తాను ఏ అంశాలపై మాట్లాడాలో శ్రోతల్నే ప్రధాని మోదీ అడుగుతున్నారు. ప్రజలు లేవనెత్తుతున్న వివిధ అంశాలపై తన అభిప్రాయాలను ఆయన తెలియజేస్తున్నారు. 'మై గవర్నమెంట్ (My Gov) వెబ్‌సైట్లు, యాప్'ల ద్వారా ఆయన తన మనోభావాలు వెల్లడిస్తు న్నారు. ప్రజల సూచనలు, అభిప్రాయాల కోసం 'మై గవర్నమెంట్ వెబ్‌సైట్'పై 1800-11-78-00 'టోల్ ఫ్రీ నంబరు'ను క్రియాశీలం చేశారు. దేశం వివిధ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వేల సంఖ్యలో ఫోన్లు ఈ టోల్ ఫ్రీ నంబరుకు అందుతున్నాయి. భారతీయులు ఎవరైనా సరే తమ ఆలోచనలు, సూచనలను ప్రధానితో పంచుకోవచ్చు. 'మై గవర్నమెంట్ వెబ్‌సైట్'కు ఇప్పటికే 61 వేలకు పైగా సూచనలు అందాయి. 1.43 లక్షలకు మించి ఆడియో సందేశాలు చేరాయి. మోదీ బృందం ఆ ఫోన్లు, సందేశాలను జాగ్రత్తగా వింటుంది.

**ప్రధాని తన రేడియో ప్రసంగంలో జాతీయ, సామాజిక ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలను ప్రస్తావిస్తున్నారు. పరిపాలనలో ప్రజలకూ భాగస్వామ్యం కల్పించే క్రమంలో, తాను ఏ అంశాలపై మాట్లాడాలో శ్రోతల్నే ప్రధాని మోదీ అడుగుతున్నారు. ప్రజలు లేవనెత్తుతున్న వివిధ అంశాలపై తన అభిప్రాయాలను ఆయన తెలియజేస్తున్నారు. 'మై గవర్నమెంట్ (My Gov) వెబ్‌సైట్లు, యాప్'ల ద్వారా ఆయన తన మనోభావాలు వెల్లడిస్తున్నారు.**

వాటిలో కొన్నింటిని ఎంపిక చేసి, ఒక్కో 'మన్ కీ బాత్' కార్యక్రమానికి ప్రధాన అంశాన్ని నిర్ణయిస్తుంది. నిర్మాణాత్మక సూచనలు, సలహాలు, ప్రతిపాదనలు, ఆలోచనలకు వేదికగా ఈ కార్యక్రమం ఇప్పటికే దేశవ్యాప్తంగా మారుమూలలకు చేరింది. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రకటనల రూపేణా భారీగా ఆదాయం వస్తోంది. గడచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లో దాదాపు రూ.10 కోట్ల దాకా ఆదాయం లభించింది. సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పార్లమెంటుకు తెలియజేసిన వివరాల ప్రకారం 2015-16లో రూ.4.78 కోట్లు, 2016-17లో రూ.5.19 కోట్ల మేరకు ఆదాయం వచ్చింది. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఆకాశవాణి (ఆలిండియా రేడియో) రూ.450 కోట్ల వార్షిక లక్ష్యాన్ని మించి రూ.455 కోట్లు సంపాదించింది. 2015-16లో దాని ఆదాయం రూ.447 కోట్లు. 'మన్ కీ బాత్' కార్యక్రమం వల్ల ఆకాశవాణి ఆర్థికంగా గట్టిగా నిలదొక్కు కోవడమే కాకుండా సమర్థమైన ప్రసార మాధ్యమంగా మరింత వేగంతో దూసుకెళ్తోంది. ఈ కార్యక్రమం ఫలితంగా ప్రధానమంత్రి సందేశం ప్రతి ఒక్కరికీ చేరడమే కాదు, దేశవ్యాప్తంగా రేడియో ప్రాచుర్యమూ పెరుగుతోందన్న శశిశేఖర్ వెంపటి (ప్రసార భారతి ముఖ్య కార్యనిర్వహణ అధికారి- సీఈఓ) వ్యాఖ్యల్లో ఎంతైనా నిజం ఉంది.

### ప్రేరణ నింపుతోన్న ప్రసంగాలు

నూట పాతిక కోట్ల భారతీయులు దేశం కోసం ఏమైనా చేద్దామని నిర్ణయించుకుంటే చాలు భవ్యమైన భవిష్యత్తు దిశగా భారతదేశాన్ని నడిపించవచ్చునని ప్రధానమంత్రి అన్నారు. ఒక రేడియో కార్యక్రమంలో మాట్లాడుతూ, తనకు తాను ప్రధానమంత్రి బదులు, ప్రధాన సేవకుడిగా చెప్పుకొనేందుకు ఇష్టపడే మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాల్లో పరిశుభ్రత, యోగ, విద్యార్థులు, విద్య, నల్లధనం, మాదక ద్రవ్యాలు, బాలికలు, రైతులు, బీమా పథకాలు, ఖాదీ, పండగలు, గ్యాసు రాయితీ, భూ సేకరణ వంటి అనేక అంశాలను ఎంపిక చేసుకొంటు న్నారు. అవన్నీ జన జీవనంతో ముడివడినవే. 2014 అక్టోబరు 3న మొట్టమొదటిసారిగా 'మన్ కీ బాత్' కార్యక్రమంలో మాట్లాడిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంగారక గ్రహానికి వ్యోమనౌకను విజయవంతంగా పంపడం, ఒక రోజు ముందుగా ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ వంటి అంశాలను ప్రస్తావించారు. ఖాదీని ప్రోత్సహించాలని 'మన్ కీ బాత్', కార్యక్రమంలో ప్రధానమంత్రి పదే పదే నొక్కి చెబుతున్నారు. ఖాదీ గ్రామీణ పరిణామాలకు పునరుజ్జీవం పోయాల్సిన అవశ్యకతను చాటుతున్నారు. తద్వారా లక్షలాది ఖాదీ కార్మికులు, వృత్తి పనివారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఆశలు కలిగిస్తున్నారు. 'మన్ కీ



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. - గాంధీ

బాత్' కార్యక్రమం ద్వారా నెలకోసారి ప్రజలతో మనసులో మాట పంచుకొంటున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పారిశుద్ధ్యం అవసరాన్ని అనేక సందర్భాల్లో నొక్కిచెప్పారు. దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపి, ఆసరాగా నిలవాల్సిన అవసరాన్నీ చాటి చెప్పారు. కొన్ని స్ఫూర్తిదాయక ఘటనలు, ఉదంతాలను ఆయన ప్రస్తావిస్తున్నారు. ఒక వయోవృద్ధుడు తన గ్రామంలో సొంత ఖర్చుతో 100 మరుగుదొడ్లు నిర్మించిన విషయాన్ని ప్రస్తావించారు. గిరిజనులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు తమ వూరి రైల్వే స్టేషన్‌ను పెయింటింగుతో కళాత్మకంగా రూపొందించిన సంగతిని మరొకసారి ఉదహరించారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను అక్కున చేర్చుకోవాలని ఉద్బోధిస్తున్నారు. 'బేటీ బచావో, బేటీ పఢావో' పథకాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు.

2015 జనవరి 27 నాటి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో మోదీ ప్రత్యేక అతిథిగా అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా పాల్గొనడం విశేషం. భారతీయ పౌరులు అడిగిన అనేక ప్రశ్నలకు ఆ సందర్భంగా మోదీ, ఒబామా సమాధానాలు ఇచ్చారు. అదే ఏడాది ఫిబ్రవరిలో జరిగిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని విద్యార్థులకు అంకితం చేశారు. బోర్డు పరీక్షలు సమీపిస్తున్న వేళ, విద్యార్థుల్లో స్ఫూర్తి, ప్రేరణ కలిగించి ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నించారు. ఇటీవలి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో పంటల బీమా గురించిన వివరాలు ఆయన తెలియజేశారు. సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న రైతులకు అవి సహాయపడేవే. పంటల బీమాకు సంబంధించిన ప్రయోజనాల గురించి రైతులకు తెలియజేయాల్సిందిగా శ్రోతలను ప్రధాన మంత్రి కోరారు. భారత్‌లో తయారీ, ఎల్ఈడీ విద్యుత్ దీపాల అవసరం వంటివాటినీ ఆయన ప్రస్తావించారు.

## బ్రహ్మాండమైన స్పందన

ప్రతి నెలా 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని నిష్ఠగా వినడం ఇప్పుడు చాలామందికి అలవాటుగా మారింది. మోదీ ఒక కుటుంబ పెద్ద తరహాలో ఈ కార్యక్రమంలో వివిధ అంశాల గురించి మాట్లాడుతున్నారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పాదుకొల్పేందుకు కృషి చేస్తున్నారు. దీనికి శ్రోతల నుంచి, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల ప్రజానీకం నుంచి బ్రహ్మాండమైన ప్రతిస్పందన లభిస్తోంది. ముంబయి, చెన్నైతో సహా ఆరు నగరాల్లో నిర్వహించిన సర్వే ప్రకారం అక్కడి జనాభాలో దాదాపు 66.7 శాతం మంది ఈ కార్యక్రమాన్ని వింటున్నారు. అది ఉపయోగదాయకంగా ఉందని భావిస్తున్నారు.


'మన్ కీ బాత్' అన్నది పూర్తిగా కొత్త తరహా సమాచార ప్రక్రియ. సందేశాన్ని నేరుగా, సూటిగా, సౌమ్యంగా ప్రజలకు చేరవేసేందుకు ఉద్దేశించిన పద్ధతి ఇది. ఈ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు మరింత చేరువకావడంతో కాంగ్రెస్ వంటి ప్రతిపక్షాలు ఇప్పటికే కుతకుతలాడు తున్నాయి. శివసేన నాయకుడు రాజ్ థాకరే వంటివారు సైతం దీనిపై విమర్శలు గుప్పించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మోదీ వెల్లడిస్తున్న వివరాలతో పుస్తకాలూ వెలువడుతున్నాయి. 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధానమంత్రి వెలువరిస్తున్న అంశాలు ఎంతో ప్రాసంగికత ప్రాధాన్యం కలిగినవని లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ వ్యాఖ్యానించారు. నరేంద్ర మోదీపై రెండు పుస్తకాలను ఆమె ఇటీవల ఆవిష్కరించారు. ప్రధానమంత్రి దేశ ప్రజలకు మరింత దగ్గర కావడానికి, ఆయన ప్రాచుర్యం బాగా పెరగడానికి 'మన్ కీ బాత్' కార్యక్రమం ఎంతగానో దోహదపడిందనడంలో మరో మాట లేదు. అనేక అంశాలపై ఎలాంటి శషభిషలకు తావు లేకుండా అత్యంత స్పష్టతతో, ముక్కుసూటిగా ఆయన మాట్లాడుతున్న తీరు, ఈ రేడియో కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవుతున్న విధానం ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఒక గొప్ప ప్రయోగం. దీని ద్వారా మోదీకి ఎంతో ప్రాచుర్యం లభించడంతో పాటు, దేశంలో రేడియో పునర్వైభవానికీ బాటలు పడ్డాయి. విమర్శకులు సైతం ప్రశంసిస్తున్న ఈ కార్యక్రమం భవిష్యత్తులో ప్రజల హృదయాలను మరింతగా హత్తుకో గలదనడంలో సందేహం లేదు. ■

## అక్టోబర్ 28, 29న రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

**అక్టోబర్ 28, 29న బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయి. మంచిర్యాల జిల్లా ఈ సమావేశాలకు ఆతిథ్యమివ్వనుంది. ముందుగా అక్టోబర్ 21, 22న కరీంనగర్‌లో జరపాలని నిర్ణయించినా అనివార్య కారణాల రీత్యా ఈ సమావేశాలు వాయిదా పడ్డాయి.**



హైదరాబాద్‌లో ఓటరు నమోదు, తొలగింపులో చోటుచేసుకుంటున్న అవకతవకలను నివారించాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి భన్వర్‌లాల్‌కు వినతిపత్రం సమర్పించారు. బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.




# అసహనంతో ప్రత్యర్థులపై కేసీఆర్ చిందులు

• ప్రవీణ్

రానున్న ఎన్నికలలో ప్రజలను ఎలా ఎదుర్కోవాలో తెలియక అగమ్యగోచరంగా ఉన్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సింగరేణి కార్మిక సంఘ ఎన్నికలలో టీఆర్ఎస్ అనుబంధ సంఘం గెలుపును పెద్ద వరంగా భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ మొత్తం అధికార యంత్రాంగాన్నీ ఉపయోగించుకొని, సింగరేణి కార్మికులను లోబరచుకునేందుకు ఎన్నో హామీలు గుప్పించి కొద్దిపాటి ఆధిక్యంతో గట్టెక్కి ఊపిరి పీల్చుకున్నారు. ఏఐటీయూసీకి చెందిన కార్మిక సంఘం అప్రతిష్ఠ మూటగట్టుకొంటున్నా స్వల్ప ఆధిక్యతే లభించడం, స్వయంగా కూతురు కవిత రంగంలోకి దిగి కార్మికులను ప్రలోభాలకు గురిచేసే, భయపెట్టే ప్రయత్నం చేసినా నామమాత్రం ఆధిక్యం రావడం గమనార్హం. ఈ గెలుపును ఒక హెచ్చరికగా భావించి పరిపాలనను సరిదిద్దుకొనే ప్రయత్నం చేయకుండా కేసీఆర్ 2019 ఎన్నికలలో కూడా గెలిచినట్లుగా అహంకారంతో ప్రతిపక్షాలను, ప్రభుత్వాన్ని వ్యతిరేకించే నాయకులను దూషణలతో, అసభ్య పదజాలంతో నిందించడం, బెదిరించడం విస్మయం కలిగిస్తున్నది.

బిజెపి అందించిన నిర్ణయాత్మకమైన మద్దతు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అనివార్యం చేసిందన్న విషయాన్నీ మరచిపోయి బిజెపిపై అసహనం వ్యక్తం చేయడం, చులకనగా మాట్లాడటం ఒక ముఖ్యమంత్రి స్థాయిని దిగజారుస్తుంది. బిజెపి పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేని పార్టీ అయితే, తెలంగాణలో గెలవలేని పరిస్థితులలో ఉంటే ఆ పార్టీ ఉనికిని గుర్తించాల్సిన అవసరమే అధికార పార్టీకి ఉండదు. కానీ బిజెపి ఉనికి కంగారు పుట్టించడంతోనే అవసరం ఉన్నా, లేకపోయినా అసహనాన్ని వ్యక్తం చేస్తున్నట్లు అర్థం అవుతుంది.

ఎన్నో ఆశలతో సాధించుకున్న రాష్ట్రంలో కుటుంబ పాలనను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కింది. కార్మిక సంఘ ఎన్నికలలో ఎక్కడా కార్మిక మంత్రి ఉనికి కనబడ లేదు. అధికారపక్ష నేతలు ఎవరూ పెద్దగా కనబడలేదు. కేవలం కేసీఆర్ కుమార్తె కవిత మొత్తం తానే అయి ప్రచారం నడిపించారు. ఈ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. అధికారమంతా సీఎం చేతిలో కేంద్రీకృతమైంది. ఆయన పేరుతో కుమారుడు, కుమార్తె, మేనల్లుడు అధికారం చెలాయిస్తున్నారు.

స్వతంత్ర్య భారతదేశ చరిత్రలో సచివాలయానికి రాని ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని చెప్పవచ్చు. బ్రహ్మాండంగా నిర్మించిన ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ఉండగా, దానిని పక్కన పడవేసి మరో ఇంద్రభవనం లాంటి 'ప్రగతి భవన్' నిర్మించుకున్నారు. మొత్తం పరిపాలన అక్కడి నుండే సాగుతుంది. ఎవరైనా అక్కడికే రావలసిందే. ముఖ్యమంత్రి మాత్రం ఎక్కడికీ పోరు. ప్రతి జిల్లాల్లో మూడు రోజుల చొప్పున విస్తృతంగా పర్యటనలు జరిపి, ప్రజల మధ్యకు వచ్చి, వారి సమస్యలు తెలుసుకొంటానని చెప్పి సంవత్సరం దాటింది. చివరకు సచివాలయానికి కూడా రాకుండా పరిపాలన సాగిస్తున్నారు. మంత్రులకే అందుబాటులో ఉండటం లేదు. అధికారం చేపట్టిన కొత్తలో ప్రధాన అంశాలను అఖిలపక్ష సమావేశం ముందుంచి ఒక నిర్ణయం తీసుకుంటానని ప్రకటించిన ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకులను కలుసుకోవడానికి కూడా తీరిక లేకుండా ఉంటున్నారు.

**ఎన్నో ఆశలతో సాధించుకున్న రాష్ట్రంలో కుటుంబ పాలనను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కింది. కార్మిక సంఘ ఎన్నికలలో ఎక్కడా కార్మిక మంత్రి ఉనికి కనబడ లేదు. అధికారపక్ష నేతలు ఎవరూ పెద్దగా కనబడలేదు. కేవలం కేసీఆర్ కుమార్తె కవిత మొత్తం తానే అయి ప్రచారం నడిపించారు. ఈ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు.**

కేసీఆర్ ఎటువంటి విమర్శలను, నిరసనలను సహించలేని స్థితిలో ఉన్నారు. చివరకు సోషల్ మీడియాలో విమర్శలపైనా అసహనం వెళ్లగక్కుతున్నారు. కేసీఆర్ పాలన అప్రజాస్వామికంగా ఉంది. చాలాకాలంగా నిరసనలకు కేంద్రంగా ఉంటూ వస్తున్న ధర్నా చౌక్‌ను ఎత్తేశారు. అవినీతి అంతు లేకుండా పోయింది. అధికార పార్టీ ఎమ్మెల్యే భూ కబ్జాలకు పాల్పడుతున్నట్లు స్వయంగా జిల్లా కలెక్టర్ చెబుతున్నా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. సాగునీటి ప్రాజెక్టుల్లో పెద్దఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి. మిషన్ భగీరథలో చాలాచోట్ల అవసరం లేకున్నా పైపులైన్లు వేశారు. మంచినీటి పథకాలు ఉన్నప్పటికీ ఊడబీకి పైపులేస్తున్నారు. ఈ ఖర్చుల కోసం ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నది.

బంగారు తెలంగాణ అంటూ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారు. మిగులు బడ్జెట్‌తో, దేశంలో గుజరాత్ తరువాత సంపన్న రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ అప్పులు నేడు 2లక్షల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదు. ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించడం లేదు. రెండు పడకల ఇళ్ల నిర్మాణం నత్త నడకన నడుస్తున్నది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు మంజూరు చేయడం లేదు. దళితులకు మూడెకరాల భూమి ఎక్కడా కనిపించడం లేదు.

విద్య, వైద్య సదుపాయాలు లేవు. ప్రసవానికి వచ్చిన పేషెంట్ల సంఖ్య పెరుగుతున్నా నిధులు లేవు. సౌకర్యాలు లేవు. మందులు లేవు. మందుల టెండర్లలో అవకతవకలు జరుగుతున్నాయి. రైతు రుణమాఫీ పథకంలో వడ్డీలు వేయనేలేదు. ప్రభుత్వం ఇచ్చిన సగం డబ్బులు అప్పుల కిందికే సరిపోయింది. కేంద్రం ఇచ్చిన రూ.800 కోట్లు కూడా రైతులకు చేరనేలేదు. పంటలకు నష్ట పరిహారం అందనేలేదు. ధరల స్థిరీకరణ కోసం నిధులు పెట్టమంటే ఇప్పటి వరకు పెట్టలేదు. దీంతో మిర్చి, కంది, సోయా, పెసర రైతులు అప్పుల పాలవడం, నష్టాలకు గురికావడం జరుగుతూనే ఉంది. ఈ అంశాలను ఎవరు ప్రశ్నించినా ప్రభుత్వం అసహనానికి, ఆగ్రహానికి గురవుతోంది. సొంత పార్టీకి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఏడేళ్లు తీసుకున్న కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఇంకెంత కాలం తీసుకుంటారో ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. ■



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. – గాంధీ

విశ్లేషణ



# వర్షాలతో హైదరాబాద్ అతలాకుతలం

• కృష్ణ చైతన్య



టీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధి ప్రకటనలకే పరిమితమవుతుంది. వాస్త వానికి నగరంలో రోజురోజుకూ దుర్భర పరిస్థితులు నెలకొంటున్నాయి. కొద్దిపాటి వర్షాలనే తట్టుకోలేని దుర్బల నగరంగా హైదరాబాద్ మారుతుంది. గత అక్టోబర్‌లో కురిసిన వర్షాలకు భాగ్యనగరం అతలాకుతల మైంది. మౌలిక సదుపాయాలు, రహదారులు, మురుగు కాలువల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం, కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకంగా పనులు చేయడంతో కొద్దిపాటి వర్షాలనూ నగరం తట్టుకోలేక పోతున్నది.

నగరంలో అనేక చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారాలు, కొందరు అధికారులు కుమ్మక్కై చెరువులను స్వాహా చేశారు. దీంతో చిన్నపాటి వర్షాలకే పలు ప్రాంతాలు జలమయమవు తున్నాయి. ఆక్రమిత స్థలాల్లో ఐదారు అంతస్తుల వాణిజ్య సముదాయాలు, అపార్టుమెంట్లు దర్శనమిస్తున్నాయి. అటువంటి భవనాలను కూల్చివేసి వరదనీరు వెళ్లే వీలు కల్పించమని మేయర్ రామ్మోహన్ ఆదేశించినా ఆక్రమార్కుల కు స్థానిక ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు లేదా వారి భర్తల అండదండలు పుష్కలంగా ఉండడంతో అధికారులు ఏమీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి.

హైదరాబాద్‌కు తలమానికంగా చెప్పుకొనే ఐటీ కారిడార్‌లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది. గత పక్షం రోజుల్లో ఎక్కువ వర్షం కురిసింది ఈ ప్రాంతంలోనే. ఉద్యోగులు విధులు ముగించు కొని ఇళ్లకు బయల్దేరే సమయంలో మొదలవుతోన్న వాన నగరవాసికి నరకం చూపించింది. ఓ వైపు వరద నీరు, మరోవైపు గుంతలతో ఉద్యోగులు వెళ్లలేక నానా ఇబ్బందులు పడ్డారు. సాధారణంగా అరగంటలో చేరే దూరానికి మూడు గంటలకు పైగా పట్టింది. వర్షాలకు రోడ్లు గుంతలు తేలాయి. ఇక ట్రాఫిక్ జామ్ నిత్యకృత్యంగా మారింది.

గతంలో చెన్నై, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో కురిసిన వర్షాలతో పోల్చితే హైదరాబాద్‌లో కురిసినది పెద్దగా చెప్పు కోదగినది కాదు. ముంబైలో ఒకే రోజు 298 మిమి వర్షం కురిసింది. కానీ హైదరాబాద్‌లో అక్టోబర్ మొదటి రెండు వారాల్లో కురిసిన వర్షం 228.8 మిమి మాత్రమే. వర్షం పడినప్పుడూ ఇతర నగరాలూ జలమయం అవుతున్నా వాన తగ్గిన అరగంట, గంట సేపటికి ఆ నీరంతా వెళ్ళిపోయి రహదారులపై సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. హైదరాబాద్‌లో మాత్రం వారాల తరబడి వరదనీరు రహదారులపై నిలుస్తోంది. ఇందుకు ప్రభుత్వ అసమర్థతే కారణం.

నగర ప్రజలు ఇంతగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, పలుచోట్ల అపార్ట్‌మెంట్లలోకి నీరు చేరినా నగరంలోనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గాని, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గాని, నగరానికే చెందిన ఇతర మంత్రులు గానీ ఎవరూ ముంపు ప్రాంతాలలో పర్యటించి పరిస్థితులను పర్యవేక్షించి, ప్రజలకు భరోసా ఇచ్చే ప్రయత్నం గాని, తక్షణ నివారణ చర్యలు తీసుకోవడం గాని చేయకపోవడం వారి నేరమయ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. సాధారణంగా తుఫాన్లు వచ్చినప్పుడు నిరంతరాయంగా వర్షం పడితే రహదారులు పాడవుతాయి. కానీ ప్రస్తుతం రోజుకు ఒకటి, రెండు గంటలు వర్షం పడినా రహదారులు పాడవుతున్నాయి. ఈ మధ్య కాలంలో వేసిన రహదారులు కూడా గుంతలు తేలుతున్నాయి. ప్రధాన రహదారులు సైతం గుంతలమయం అయ్యాయి. నీరు నిలిచే ప్రాంతాల్లోనే కాకుండా అంతటా గుంతలు ఏర్పడ్డాయి. నాణ్యతా రాహిత్యంగా పనులు చేయడం వల్లే ఈ దుస్థితి. నీటికి, బీటీకి పడదని విస్తృతంగా ప్రచారం చేసిన ఇంజనీర్లు దానినే సాకుగా చూపి ఇష్టానుసారం రోడ్లు వేస్తున్నారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నిబంధనల ప్రకారం 140 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నప్పుడు బీటీ మిక్సింగ్‌ను రోడ్డుపై వేయాలి. 120 డిగ్రీలకు తగ్గేలోపు రోలింగ్ చేయాలి. అప్పుడే రోడ్డు గట్టి పడుతుంది. కానీ హైదరాబాద్‌లో బీటీ మిక్సింగ్ వేశామా? లేదా? అన్న దానికే ప్రాధాన్యతనిస్తున్నారు. నిర్ణీత స్థాయి ఉష్ణోగ్రత ఉందా? లేదా? అన్నది పట్టించు కోవడం లేదు.

గుంతల మరమ్మత్తులోనూ శాస్త్రీయత లోపించింది. క్రమ పద్ధతిలో గుంతలను తవ్వి మరమ్మత్తు చేయాలి. గుంతల్లో నీళ్లున్నా తొలగించకుండా బీటీ మిక్సింగ్ వేసి వెళ్లి పోతున్నారు. దానిపై వాహనాలు వెళ్తే వెంటనే బీటీ కొట్టుకుపోతోంది. దీంతో మూడు, నాలుగు రోజులకు మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయి. కొన్ని చోట్ల గుంతలు పడినా సకాలంలో పూడ్చక పోవడంతో అవి పెద్దవై కొన్ని మీటర్ల మేర రహదారి పాడవుతోంది. ఇంజనీరింగ్ పరిభాషలో వీటిని బ్యాడ్ ప్యాచెస్‌గా పరిగణిస్తూ మళ్లీ కార్పెటింగ్ చేస్తున్నారు. ముందు రూ.91 కోట్లతో రోడ్ల మరమ్మత్తు పనులు చేస్తామని చెప్పిన అధికారులు తర్వాత రూ.77.77 కోట్లు అని చెప్పడం గమనిస్తే నిర్దిష్టమైన శాస్త్రీయ పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా సాగుతున్నట్టు అర్థం అవుతుంది.

అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆక్రమణ దారుల పట్ల ఉక్కుపాదంతో వ్యవహరిస్తామని కొన్ని రోజులు, ఎంపిక చేసిన కొందరిపై హడావుడి చేసిన ప్రభుత్వం ఆ తర్వాత పూర్తిగా మౌనం వహించింది. ప్రభుత్వంలోని పెద్దల అండదండలతోనే ఆక్రమణదారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు భావించాల్సి వస్తుంది. ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించి సంబంధిత అధికారులను బాధ్యులుగా చేసి క్రిమినల్ చర్యలు తీసుకోనిదే కబ్జాకోరుల కబంధ హస్తాల నుండి హైదరాబాద్‌ను కాపాడడం సాధ్యం కాదు. ■

అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. - బైరన్

వర్తమానం



# సీపీఎం అంతంతోనే రాజకీయ హింసకు తెర

కేరళలో జాతీయవాదుల హత్యలకు నిరసన బిజెపి చేపట్టిన "జన రక్ష యాత్ర" అక్టోబర్ 3 నుంచి 17 వరకు సాగింది. ఈ యాత్రను పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రారంభించారు. పయ్యన్నూరులోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నుంచి యాత్ర మొదలుపెట్టారు. పయ్యన్నూరు నుంచి పిలథర వరకు యాత్రలో పాల్గొన్నారు. సీపీఎం అంతమైతేనే రాజకీయ హత్యలు ఆగిపోతాయని అమిత్ షా తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. 2001 నుంచి కేరళలో బిజెపి, ఆరెస్సెస్ కార్యకర్తలు హత్యకు గురయ్యారని, ఈ హత్యలకు కారకులెవరో సమాధానం చెప్పాలని సీపీఎం నాయత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "బిజెపి, ఆరెస్సెస్ కార్యకర్తలను చంపింది ఎవరు?.. అని నేను ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్‌ను అడుగుతున్నాను. ఒకవేళ ఆయన సమాధానం చెప్పకపోతే ఈ హత్యలకు ఆయనే కారణం" అని స్పష్టం చేశారు. మనదేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ కమ్యూనిజం తెరమరుగువు తోందని అమిత్ షా అన్నారు.

"సీపీఎం ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ రాజకీయ దౌర్జన్యకాండ కొనసాగుతుంది. కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపురలో పరిస్థితే దీనికి నిదర్శనం" అని అమిత్ షా అన్నారు. కేరళలో దౌర్జన్యానికి స్వస్తి పలకాలని బిజెపి కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. ఎన్నికల సమయంలోనే విపక్షాలు అసహనం గురించి ఘాటుగా చర్చిస్తున్నారని ఎద్దేవా చేశారు. "ఒకే రకమైన అసహనం" గురించే మాట్లడడాన్ని అమిత్ షా తప్పుపట్టారు. బిజెపి కార్యకర్తలను కేరళ, బెంగాల్‌లో హత్య చేస్తే ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ఒక రకమైన అసహనం గురించి మాత్రమే మాట్లాడడం మంచిది కాదని హితువు పలికారు. "కేరళ, బెంగాల్‌లో మన కార్యకర్తలను హతమార్చినప్పుడు, కశ్మీర్ నుంచి కశ్మీరీ పండిట్లను తరిమి వేసినప్పుడు, అసహనం గురించి మాట్లాడరు.. కానీ ఎన్నికల సమయంలో అసహనం గురించి తీవ్రంగా చర్చిస్తారు. అసహనంపై చర్చలో ఒకే రీతిలో మాట్లాడని వాళ్లకు ఆ అంశం గురించి మాట్లాడే హక్కు లేదు" అని అమిత్ షా కుండబద్దలు కొట్టారు. "జిహాదీ, వామపక్ష తీవ్రవాదం అంతమొందాలి.. ప్రజలు సురక్షితంగా జీవించాలి" అన్న ఇతివృత్తంతో ఈ యాత్ర చేపట్టారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కుమ్మనం రాజశేఖరన్ నాయకత్వం లో ఈ యాత్ర సాగింది.

కేరళ, దేశనలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది బిజెపి కార్యకర్తలు ఈ యాత్రలో పాల్గొన్నారు. అక్టోబర్ 4న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ కూడా పినరాయ్ విజయం స్వస్థలమైన కన్నూరుకు సమీపంలోని కీచెరి నుంచి యాత్రలో పాల్గొన్నారు. ఈ ప్రాంతమే రాజకీయ దౌర్జన్యకాండకు కేంద్రంగా ఉంది. ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంలో రాజకీయ హింసకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ యాత్ర కేరళలోని అనేక ప్రాంతాల గుండా సాగి అక్టోబర్ 17న తిరువనంతపురంలో ముగిసింది. ముగింపు సభలోనూ అమిత్ షా పాల్గొన్నారు.






### తెలంగాణ నుంచి..

తెలంగాణ నుంచీ "జన రక్ష యాత్ర"లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి ఈ యాత్రలో భాగస్వాములయ్యారు. ఇక రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, జాతీయ కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో 200 మంది యువమోర్చా కార్యకర్తలు ఈ యాత్రలో పాల్గొన్నారు.

కేరళలో చేపట్టిన "జన రక్ష యాత్ర"కు మద్దతుగా హైదరాబాద్‌లోనూ అక్టోబర్ 9న భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీ ఇందిరా పార్క్ నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సీపీఎం కార్యాలయం వరకు సాగింది. ఈ ర్యాలీలో కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు సహా పెద్దసంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి



ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు ఫూలే

జనవాణి

# జన రక్ష యాత్రతో కమ్యూనిస్టులకు గుబులు

● సుధా కస్తూరి

ప్రజాస్వామ్యం అంటే విరుద్ధ అభిప్రాయాల వ్యక్తీకరణ. ప్రజాస్వామ్యం అంటే విభిన్న ఆలోచనలను కలిసి కూచుని, చర్చించి, వాదించగలగడం. ప్రతి వాడికీ తనకు నచ్చిన రీతిలో, ప్రజాస్వామ్య నియమాలకు అనుగుణంగా ఆచరించగలగడం. ప్రజాస్వామ్యంలో హింసకు తావుండకూడదు. ప్రజాస్వామ్యం రక్తపాతం కాకూడదు. నచ్చని సిద్ధాంతాలను పాటించే వారిని నరికేయడం ప్రజాస్వామ్యం కాదు.

కానీ వర్గశత్రు నిర్మూలనం డీఎన్ఏలో ఉన్న కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యం మేక తోలు కప్పుకొన్న తోడేళ్లు. బెంగాల్‌లో సేన్‌బారీ హత్యల నుంచి కేరళలో జరుగుతున్న నరమేథం దాకా వారి అసహనానికి ఎన్నెన్నో ఉదాహరణలున్నాయి. బెంగాల్‌లో కమ్యూనిస్టులు అధికారంలోకి రాగానే సేన్‌బారీ అనే గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన ఒక కుటుంబంపై దాడి చేసి, నలుగురు అన్నదమ్ముల్ని నరికేశారు. అదీ అత్యంత కిరాతకంగా. అయితే మార్క్సిస్టులు అంతటితో ఆగలేదు. ఆ తరువాత సంతానం రక్తాన్ని అన్నంతో కలిపి, వారి తల్లి చేత తినిపించారు. దీంతో మొదలైన మార్క్సిస్టు రక్తదాహం మూడు దశాబ్దాలు బెంగాల్‌ను కుదిపేసింది. ఆ అంటువ్యాధి ఇప్పటికీ ప్రభుత్వం మారినా తగ్గలేదు. మమతా దీదీ కూడా అదే బాటలో పయనించేలా చేస్తోంది.

ఇక కేరళలో కమ్యూనిస్టులు తమ సైద్ధాంతిక విరోధులైన ఆరెస్సెస్, బిజెపిలపై తొలి నుంచీ కత్తి కట్టారు. రక్తం పారించారు. కమ్యూనిస్టులు ప్రభుత్వంలోకి వచ్చిన ప్రతిసారి జాతీయవాద శక్తులపై క్రూరాతిక్రూరంగా దాడులు చేయించారు. ప్రాణాలు తీశారు. వామపక్ష ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడే హత్యాకాండ పెచ్చరిల్లుతుంది. ఉదాహరణకి 2000 సంవత్సరంలో కమ్యూనిస్టుల ఏలుబడి జరిగింది. ఆ తరువాత కమ్యూనిస్టు కంచుకోట కన్నూర్‌లో తొమ్మిది హత్యలు జరిగాయి. 2008లో మళ్లీ మార్క్సిస్టు పాలన మొదలుకాగానే కన్నూరులో పన్నెండు హత్యలు జరిగాయి. కేరళలో జరుగుతున్న రాజకీయ హత్యల్లో 600 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అరెస్టయ్యారంటే హింసాకాండకు ఎవరు పాల్పడుతున్నారో సులువుగానే అర్థమౌతుంది. వీటిలో 280 మంది బిజెపి కార్యకర్తలు, 52 మంది కాంగ్రెస్ కార్యకర్తలు అరెస్టయ్యారు. పాలన కమ్యూనిస్టులది. ఒకవేళ బిజెపి హత్యలు చేసి ఉంటే వారిని పెద్దసంఖ్యలో అరెస్టు చేయాలి. కానీ అలా జరగలేదు. ఎందుకంటే దాడులు చేస్తోంది కమ్యూనిస్టులే కాబట్టి. 2016లో కమ్యూనిస్టుల పాలనలో ఒక్క కన్నూరులోనే 400 రాజకీయ హింసాత్మక ఘటనలు జరిగాయి. 2000 నుంచి 2016 వరకూ కేరళలో జరిగిన రాజకీయ హత్యల్లో సగం కమ్యూనిస్టు కంచుకోట కన్నూరులోనే జరిగాయి.

కేరళలో కమ్యూనిస్టు పార్టీలు కొన్ని గ్రామాలను "పార్టీ గ్రామం"గా ప్రకటించారు. అంటే ఆ గ్రామంలో కమ్యూనిస్టు తప్ప మరెవ్వరూ రాజకీయ కార్యకలాపాలు చేయకూడదు. ఒకవేళ చేస్తే వారిపై దాడులు జరుగుతాయి. హత్యలు జరుగుతాయి. ఉదాహరణకు ప్రసిద్ధ పర్యాటక స్థలం కుమరకోమ్ గ్రామంలో పంచాయతీ సభ్యుడిగా సేతు అనే బిజెపి కార్యకర్త ఎన్నికయ్యాడు. అది పార్టీ గ్రామం. అక్కడ ఒక బిజెపి కార్యకర్త వార్డు మెంబర్‌గా ఎన్నిక కావడం కమ్యూనిస్టులకు మింగుడు పడలేదు. ఆయనపై ఇప్పటికి ఆరు సార్లు దాడులు జరిగాయి. మూడు సందర్భాల్లో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే పోలీసు స్టేషన్లో ఇన్‌స్పెక్టర్ సీటులో తనపై దాడి చేసిన వాడే కూర్చుని కనిపించాడు. ఇది కేరళలో కమ్యూనిస్టు మార్కు ఎర్ర ప్రజాస్వామ్యం.

దీనికి వ్యతిరేకంగా కేరళ చరిత్రలో తొలిసారి ఒక భారీ ప్రజా ఉద్యమం జరిగింది. బిజెపి ఆధ్వర్యంలో అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 16 వరకూ జన రక్ష యాత్ర జరిగింది. కమ్యూనిస్టు హింస ద్వారా ప్రభావితమైన ప్రాంతాల్లో ప్రజల్లో ధైర్యం నింపేందుకు, కమ్యూనిస్టు హింసా విధానాలను ఎండగట్టేందుకు. జాతీయ శక్తులకు ఊతమిచ్చేందుకు ఈ పాదయాత్ర సాగింది. కమ్యూనిస్టు కంచుకోట కన్నూరు నుంచి ప్రారంభమైన ఈ యాత్ర కేరళలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించింది. ఈ యాత్రకు అపూర్వ స్పందన లభించడం, జనం స్వచ్ఛందంగా యాత్రలో పాల్గొనడం కమ్యూనిస్టులకు కంగారు పుట్టించింది. పాదయాత్ర జరిగిన ప్రతి చోటా కమ్యూనిస్టుల కిరాతకాలకు బలైన జాతీయవాద కార్యకర్తలకు స్మృత్యంజలి ఘటించడం, వారి కుటుంబ సభ్యులను పలకరించడం జరిగింది. జిహాదీల ఉన్మాదానికి చేతులు కోల్పోయిన డాక్టర్ జోసెఫ్‌ను కూడా ఈ యాత్రలో కలవడం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఎంపీ మీనాక్షి లేఖి ఇంకా అనేకమంది ఈ యాత్రలో పాల్గొన్నారు. దీంతో కమ్యూనిస్టు కిరాతకాల గురించి దేశమంతటా తెలిసింది. వివిధ రాష్ట్రాల రాజధానుల్లో ఊరేగింపులు, ర్యాలీలు జరిగాయి. కమ్యూనిస్టు క్రౌర్యం, అసహనం గురించి తెలుసుకుని యావత్తు దేశమూ నివ్వెరపోయింది.

అంతే కాదు. అసహనం పేరిట కుహనా రచ్చను సృష్టిస్తున్న మేధావి ముసుగులో దాగున్న మార్క్సిస్టుల బండారాన్ని, రెండు నాల్కల ధోరణిని కూడా ఈ జనరక్షా యాత్ర సమర్థవంతంగా బయటపెట్టింది. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కుమ్మనం రాజశేఖరన్ నాయకత్వంలో జరిగిన ఈ యాత్ర ఘన విజయాన్ని సాధించింది. అయితే కమ్యూనిస్టులు హింసా రాజకీయాలను మాని, నిజమైన ప్రజాస్వామ్యం వైపు పయనిస్తారన్న ఆశలు మాత్రం లేవు. ఎందుకంటే ఒక వైపు యాత్ర జరుగుతూండగానే ఆరెస్సెస్ కార్యకర్తలపై దాడులు జరిగాయి. ఆరెస్సెస్ కార్యాలయంపై దాడులు జరిగాయి. వామపక్షాలను రాజకీయంగా ఓడించేందుకు ప్రజా భాగస్వామ్యంతో ప్రజాస్వామ్య విజయం సాధించడమొక్కటే మార్గం. జనరక్షా యాత్ర అందుకు ఒక సాధనం. ■

# జనధన్ ఖాతాలతో గ్రామీణ విప్లవం

• కర్రావు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనధన్ యోజనను ప్రవేశపెట్టినప్పుడు చాలా మంది చాటుగా నవ్వుకున్నారు. బ్యాంకు ఖాతాలు తెరిపించడమూ ఒక పథకమేనా అన్నారు కొందరు. ఖాతాలైతే తెరుస్తారు కానీ అందులో డబ్బులెవరు వేస్తారు అని అడిగారు ఇంకొందరు. కోట్ల సంఖ్యలో గ్రామీణ పేదలు ఖాతాలు తెరిచాక చాలా మంది ఇదేదో మఖలో పుట్టి పుబ్బలో చచ్చిపోయే పథకం అన్నారు. చాలా మందికి అసలు ఈ బ్యాంకు ఖాతాలు తెరిపించడం ఎందుకో అర్థమే కాలేదు.

ఆర్థిక వ్యవస్థలో ప్రజలందరినీ భాగస్వాములు చేయడమే ఈ పథకం లక్ష్యం. ప్రధాని మోదీ తొలి నుంచీ ఈ పథకం వల్ల ప్రజల్లో పొదుపు చేయడం పెరుగుతుందని, తద్వారా గ్రామీణ, పట్టణ పేదల ఆలోచనలు మారతాయని, దాని వల్ల వారి జీవనశైలిలో మంచి మార్పులు చోటుచేసుకుంటాయని చెబుతూ వస్తున్నారు. విత్తనం నాటితే మొలకెత్తుతుంది. మొలకెత్తితే మొగ్గలు తొడుగుతాయి. పూలు పూస్తాయి. కాయలు కాస్తాయి. పంట పండుతుంది. జనధన్ ఖాతా విషయంలోనూ ఇదే జరిగింది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక పరిశోధన విభాగం జనధన్ పై చేసిన అధ్యయనంలో ఇదే విషయం వెలుగులోకి వచ్చింది. జనధన్ ఖాతాలు తెరుచుకున్న చోట్ల ద్రవ్యోల్బణం తక్కువగా ఉంది. ప్రజల్లో పొదుపు పెరిగింది. అన్నిటికన్నా ముఖ్యంగా మద్యం, పొగాకు వాడకంపై ఖర్చులు గణనీయంగా తగ్గాయి. దేశంలో 30 కోట్ల జనధన్ ఖాతాలు తెరుచుకున్నాయి. వీటిలో ఎక్కువ ఖాతాలు నోట్ల రద్దు తరువాత తెరుచుకున్నాయి. ఈ మొత్తం జనధన్ ఖాతాల్లో 75 శాతం ఖాతాలు పది రాష్ట్రాల్లో ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్ లో 4.7 కోట్ల ఖాతాలు, బీహార్‌లో 3.2 కోట్లు, బెంగాల్‌లో 2.9 కోట్ల ఖాతాలున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ పట్టణ వినియోగదారుల ధరల సూచికపై జనధన్ ఖాతాల ప్రభావాన్ని అద్యయనం చేసింది.

ఇందులో తేలిందేమిటంటే పేదలు, గ్రామీణులు, ఇప్పటి వరకూ బ్యాంకింగ్ వ్యవస్థ పరిధికి దూరంగా ఉన్న వారందరూ వ్యవస్థతో ముడిపడ్డారు. ఈ వ్యవస్థీకరణ జనధన్ యోజన




ప్రధాన లక్ష్యం. ఖాతాలు తెరిచిన తరువాత ప్రజలలో పొదుపు చేయడం పెరిగింది. ప్రజలు బ్యాంకులకు వెళ్తున్నారు. డెబిట్ కార్డులను వాడుతున్నారు. ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన సౌమ్య కాంతి ఘోష్ ఖాతాదారులలో ఆల్కహాల్ వాడకం, మాదక ద్రవ్యాల వాడకం గణనీయంగా తగ్గిందని, దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. అంటే ప్రజల అలవాట్లలో మార్పు వస్తోందని, ముఖ్యంగా నోట్ల రద్దు తరువాత ఈ మార్పు మరీ ప్రస్ఫుటంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. బీహార్, బెంగాల్, మహారాష్ట్ర, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అక్టోబర్ 2016 తరువాత ఔషధాల కొనుగోలు, ఆరోగ్య సేవల కోసం వెచ్చించడం పెరిగింది. అంటే ప్రజలు తమ ఆరోగ్యం గురించి ఆలోచించడం ప్రారంభించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీలో ప్రొఫెసర్‌గా ఉన్న ఎన్.ఆర్.భానుమూర్తి కూడా జనధన్ అకౌంట్లలో డబ్బు వేయడం అలవాటైన చోట్ల మద్యం కోసం ఖర్చు చేయడంలో స్పష్టంగా తగ్గుదల కనిపిస్తుందని చెబుతున్నారు.

అధ్యయనంలో చెప్పిన మేరకు ఉత్తరప్రదేశ్ లో గ్రామీణ వినియోగధారుల ధరల సూచికలో 3.6 శాతం తగ్గుదల నమోదైంది. పాన్, పొగాకు, ఆల్కహాల్ సేవలనంలో 2.3 శాతం తగ్గుదల కనిపించింది. అదే విధంగా బీహార్‌లో సూచికలో 1 శాతం తగ్గుదల నమోదైతే, మాదక ద్రవ్యాల వాడకంలో 0.9 శాతం తగ్గుదల కనిపించింది. పశ్చిమ బెంగాల్‌లో అన్నిటికన్నా గణనీయమైన మార్పు కనిపించింది. అక్కడ సూచికలో అయిదు శాతం తగ్గుదల కనిపించింది. దీని వల్ల మత్తు పదార్థాల వాడకం 4.6 శాతం తగ్గింది. రాజస్థాన్, ఒడిశా, కర్నాటకల్లోనూ ఈ మార్పు స్పష్టంగా కనిపించింది.

వాస్తవమేమిటంటే గ్రామీణ వనరులు, మౌలిక వసతుల కల్పన పై, గ్రామీణ పొదుపు, చిన్న మొత్తాల రుణ సదుపాయం, మార్కెట్ల అందుబాటు వంటి కారణాలు కూడా జనధన్‌కి తోడయ్యాయి. దీని వల్ల సమాజం ఖర్చు చేసే పద్ధతిలో మార్పు వస్తోంది. ఒక జవాబు దారీతనం, బాధ్యతాయుతమైన ఆర్థిక క్రమశిక్షణ కనిపిస్తున్నాయి. వీటిన్నిటి ఫలితాలు కనిపించడం ఇప్పుడిప్పుడే మొదలైంది. రాబోయే రోజుల్లో మరింత స్పష్టంగా కనిపించబోతోంది. మనమంతా కోరుకునే అచ్చేదిన్ ఇవే కదా!!! ■



నిరుత్సాహపడితే దైవం కూడా వ్యతిరేకిస్తుంది. – ఆచార్య చాణక్యుడు


Swamy Vivekananda Seva Samithi Education Trust
HONESTY IS HUMANITY
Since 1988
HINDU PUBLIC SCHOOL
Affiliated to CBSE
SANATHNAGAR, HYDERABAD-18.Phone:04023704355,23711185
E-mail ID : hindu_pschool88@yahoo.com
Visit us : www.hindupublicschool.com
28 Years of Quality Education
* Affiliated to CBSE * NCC (Boys & Girls) *ABACUS * IIT*YOGA
* DANCE * MUSIC * KARATE * ART & CRAFT * SPORTS
HINDU TECHNO SCHOOL
Regd. by Govt. of Telangana
APHB Colony, Opp. IDPL Colony, Chintal, HYDERABAD – 18
Phone : 040 – 23721122, 23079869
E-mail ID : hindutechno1@gmail.com
Vist us : www.hindutechnoschool.com
Building Firm Foundation for Bright Future
*YOGA * DANCE * KARATE * ART & CRAFT *SPORTS
HINDU JUNIOR COLLEGE FOR GIRLS
HINDU DEGREE & PG COLLEGE FOR WOMEN
Near Hanuman Devastanam, Sanath Nagar, Hyderabad – 18. Phone : 040 – 65505981
Visit us : www.hinducollegeforwomen.com
Courses Offered for INTERMEDIATE
M.P.C. - Bi.P.C - M.E.C. - C.E.C.
B.Sc.
*Maths, Physics, Computer Science
*Maths, Statistics, Computer Science
*Maths, Chemistry, Computer Science
*Maths, Electronics & Computer Science
*Micro Biology, Chemistry, Computer Application
*Micro Biology, Bio-Technology, Chemistry
B.Com. * Regular * Computers
M.Com,M.Sc. * Computer Science * Organic Chemistry
B. Shyam Sunder Goud
B.Com., L.L.B.
Managing Trustee
Swamy Vivekananda Seva Samithi Education Trust








# MAHAVEER
## GROUP OF INSTITUTIONS
(AN ISO 9001-2008 CERTIFIED INSTITUTION)

Counseling Code : MHVR

**MAHAVEER INSTITUTE OF SCIENCE & TECHNOLOGY**

Estd : 2001

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

| | | |
|---|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| IT \| MECH. \| CIVIL \| AERO | PG |
| M.Tech | DE & CS \| VLSI \| PE & ES \| CSE \| SE \| AMS | MBA |

Counseling Code : MHVR

**MAHAVEER Institute of Science & Technology Polytechnic** (2nd Shift)

Estd : 2009

(Approved by AICTE, Affiliated to SBTET Hyderabad.)

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

| | |
|---|---|
| Polytechnic | DECE \| DEEE \| DCME \| DME \| DCE |

Counseling Code : AARM

**AAR MAHAVEER ENGINEERING COLLEGE**

Estd : 2010

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Email: aarm.admissions@gmail.com | website : aarm.ac.in

Courses Offered :

| | |
|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| MECH. |

**MAHAVEER DEGREE COLLEGE**

For Arts, Commerce & Science

Estd : 2014

(Approved by Telangana Govt. - Affiliated to Osmania University)

Email: mdc.admissions@gmail.com | website : mahaveerdegreecollege.com

Courses Offered :

| | | | |
|---|---|---|---|
| B.Com | Computers & General | B.Sc | MSCs |

Sponsored by MAHAVEER EDUCATIONAL SOCIETY

**FOR NRI / MANAGEMENT SEATS**

Ph. : 040-6459 3899, 6459 6979, 65810046

Cell: 7093600300 | 7093600400 | 9849516669 | 9849944411
7032211640 | 7032211641 | 7032211643 | 9542001907

Vyasapuri, Bandlaguda, Post : Keshavgiri, Hyderabad - 500 005.




కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి దూరమవుతుంది. – షేక్స్పియర్

Declaration No. K1852/SB/81/2005

R.N.I. No.52751/91, Postal Regd. No.H-HD-GPO/018/2015-2017
Date of Publication : 18-10-2017
Date of Posting : 23-10-2017







# గుజరాత్ గౌరవ మహాసమ్మేళన్ చిత్రాలు



Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU** on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan, opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.